స్థాపితము 1925 రిజిస్టర్డు నెం A— 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 15 : : హైద్రాబాద్, సోమవారం 16-1-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

101315

పులిని చంపిన ఎం. ఎల్. ఏ.

హైద్రాబాద్, జనవరి 15

ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు తాలూకా మలంజిగ్రామ పరిసరాలలో ఒక ఆడపులి కొంతకాలంనుండి మనుష్యుల తినమరిగి ఇప్పటివరకు ముప్పది ఆరుగురిని చంపినది. 50 మందిని గాయపరచినది. దీనిని ఈ నెల 9 వ తేదీనాడు శ్రీ జి. నారాయణరెడ్డి ఎం. ఎల్. ఏ. చంపినారు. దుప్పులు ఎనుబోతు వేటకై ఆ రోజు సాయంకాలం ఒక జీపులో వీరు మరో 8 మందితో కలిసి అడవికి వెళ్లగా ఈ పులి ఎదురైనది.

శ్రీ పి. టి. రెడ్డి చిత్ర కళా ప్రదర్శన

హైద్రాబాద్, జనవరి 15

ఆంధ్రప్రదేశ్ విఖ్యాత చిత్రకారులగు శ్రీ పి. టి. రెడ్డి రచించిన వర్ణచిత్రాలు రేఖాచిత్రాలు వివిధ రకములవి 165 కు పైగా అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనలోని అద్దపు గ్యాలరీలో ఈ నెల 13 వ తేదీ నుండి ప్రదర్శనకు పెట్టబడినవి. లాంఛన ప్రాయమైన ప్రారంభోత్సవాలు రిబ్బన్ కటింగ్ లేకుండా ఈ ప్రదర్శనను తెరవడం ప్రత్యేకమైన విశిష్టత. శ్రీ రెడ్డి దంపతులు తొలిరోజు వచ్చిన అతిథులను ప్రేక్షకులను సాదరంగా ఆహ్వానించారు. శ్రీ రెడ్డి చిత్రాలు కళాభిమానులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. దీని ప్రదర్శన ఈ నెల 20 వ తేదీవరకు కొనసాగుతుంది. (స్వ. వి.)

శ్రీరాజేశ్వర్ దయాళ్‌ను ఉపసంహరించాలని డిమాండు

గోదావరి- కృష్ణా జలాల వివాదం

ఆంధ్ర-మహారాష్ట్రల మధ్య సంప్రదింపులద్వారా పరిష్కరించుటకు కేంద్రం తలంపు

న్యూఢిల్లీ, జనవరి 15

ఆంధ్ర-మహారాష్ట్రల మధ్య గల కృష్ణా, గోదావరీ నదీ జలముల వినియోగ వివాదమును సంప్రదింపులద్వారా పరిష్కరించుటకు కేంద్రప్రభుత్వముపయత్నించగలదని తెలియుచున్నది.

కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహీం, ఉపమంత్రి శ్రీ జె. ఎల్. హాథీ కుంటా ప్రాజెక్టుకు వెళ్ళుతూ జనవరి 16 న హైద్రాబాదును దర్శించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులతో ఈ విషయమై చర్చిస్తారట.

చర్చలవల్ల విషయం పరిష్కరింపబడకున్న మధ్యస్థకోర్టుకు నివేదించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ చావన్ ప్రకటించుటతో ఈ వివాదం మళ్లీ తలెత్తింది.

కేంద్ర ప్రభుత్వం సంప్రదింపుల ద్వారా విషయ పరిష్కారము చేయాలని సంకల్పించినందునే ట్రిబ్యునల్‌ను నియమించలేదని; ఆంధ్ర-మహారాష్ట్ర వివాదమును పరిష్కరించుటకు కేంద్రము మిక్కిలి ఆసక్తి కలిగియున్నదని, నదీ వివరాలను కేంద్ర మంత్రిత్వము పరిశీలించుచున్నదని. ఆంధ్ర ప్రభుత్వం రాష్ట్రాల పునర్విభజన దృష్ట్యా నీటి సర్దుబాటునకు సుముఖమే కాని ఒడంబడికనే పునః పరిశీలించుటను వ్యతిరేకించుచున్నదని పి. టి. ఐ. వార్త.

గవర్నరు పొదుపు ఉద్యమ ఫలితం

రాజభవన్ విద్యుత్ వాడకంలో నెలకు 1200 యూనిట్ల తగ్గుదల

హైద్రాబాద్, జన 15

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ గత సంవత్సరం 15 వ ఆగస్టున ఆరంభించిన పొదుపు ఉద్యమము మిక్కిలి విజయాన్ని సాధించిందని రాజభవన్ అధికారి ఒకరన్నారు.

గవర్నర్ అన్ని విషయాలందు పొదుపు నవలంబించారు. వారవలంబించిన పొదుపువలన విద్యుత్ వాడకము మాసమునకు 1200 యూనిట్లు తగ్గింది. నీటి వాడకము, విందులు తదితర విషయాలందు కూడ పొదుపు ఆచరించబడుచున్నది. అని ఆయన తెలిపారు.

సమితి, పరిషత్ కార్యాలయములకు సెలవు రోజులు

హైద్రాబాదు, జనవరి 15

పంచాయత్ సమితులు, జిల్లా పరిషత్తుల అధీనమునందున్న కార్యాలయములకు, ఇతర సంస్థలకు ప్రభుత్వము ప్రభుత్వ కార్యాలయములకు, ఇతర సంస్థలకు ప్రకటించునట్టి సెలవులు మాత్రమే వర్తిస్తాయని ఒక ప్రకటనలో పేర్కొనబడినది.

హౌసింగ్ బోర్డు జూనియర్ యింజనీరు అరెస్టు

హైద్రాబాద్, జనవరి 15

గురువారం రాత్రి (12 వ తేదీ) బైరఠాబాదులో స్థానిక గృహనిర్మాణ సంఘానికి చెందిన జూనియర్ యింజనీరు హమీదుద్దీన్ మల్లయ్య అనే ఆసామిదగ్గర అక్రమంగా 75 రూపాయలు బహుమానముగా తీసుకోడానికి ఉద్యుక్తుడవుతుండగా అవినీతి నిరోధక సంఘ శాఖ ఆయనను పట్టుకొన్నదని వార్త అందింది.

జూనియర్ యింజనీరు తర్వాత బెయిలుమీద విడుదల చేయబడ్డాడు. ఆయనమీద మోపబడ్డ అభియోగం దర్యాప్తులో ఉన్నది.

అందిన సమాచారాన్నిబట్టి యీ క్రింది విశేషాలు తెలుస్తున్నవి.

మల్లయ్య ఇల్లు కట్టుకోడానికి అనుమతి కావలసివచ్చి యింజనీరు హమీదుద్దీను నాశ్రయించటం దానిపై ఆయన అది యివ్వడానికి అతనిని డబ్బు అడగటం, యిద్దరూ ఒక ఒప్పందానికి రావటం జరిగింది. దీనిని గమనించి అవినీతి నిర్మూలన శాఖ సిబ్బంది ఒక పన్నాగం పన్నింది. ఆ ఒప్పందం ప్రకారం ఇంజనీరు బైరఠాబాదులోని మల్లయ్య మకాముకువెళ్ళి డబ్బు తెచ్చుకోవలసి వున్నది. మొన్న గురువారం రాత్రి సుమారు 7-30 గంటలకు యింజనీరు హమీదుద్దీన్ యింటికి వేరగానే, ఆతనికి మల్లయ్య చేత డబ్బు చెల్లించబడింది. ఆ సమయంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కల్యాణ్‌ప్రసాద్ ఇన్స్పెక్టర్లు శ్రీయుతులు చంద్రశేఖరబోషి, శ్రీనివాస్ నాయుడుల తోడ్పాటుతో యింజనీరు చేరిన యింటికి సమీపంలో కాపువేసి వుండి, ఆయన డబ్బుతోసహా బయటకు రాగానే పట్టుకొన్నారని తెలుస్తున్నది.

కేసుకు సంబంధించిన పంచాయతీ ముగిసిన తర్వాత యింజనీరు హమీదుద్దీన్ వద్ద ఉన్న డబ్బును స్వాధీనం చేసుకొని అనంతరం బెయిలుమీద విడుదలచేసినట్లు భావించబడుచున్నది.

ప్రపంచమంతటా

బియ్యం ఉత్పత్తి స్థితిలో మెరుగు

అంతర్జాతీయ ఆహార, వ్యవసాయ ఉపసంఘ సమావేశంలో శ్రీ దేశ్‌ముఖ్ అభిప్రాయము

న్యూఢిల్లీ, జనవరి 15

బియ్యముయొక్క ఆర్థిక స్తోమతలను పరిశీలించుటకై ప్రపంచ ఆహార, వ్యవసాయ సలహాసంఘ ఉపసంఘ రెండు వారాల సమావేశము మొన్న విజ్ఞానభవనములో ప్రారంభమైనది.

విజ్ఞాన భవనములో కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ పి.ఎస్.దేశ్‌ముఖ్ ప్రారంభించిన యీ సమావేశములో ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్తాన్ బర్మా, కెనడా, సిలోన్, ఘానా, ఇండొనీషియా, జపాన్, మలయా, పాకిస్తాన్, సంయుక్త అరబ్ గిపబ్లిక్, ఇతర బియ్యము ఉత్పత్తి దేశాలు మొత్తము 31 పాల్గొనుచున్నవి. అంతర్జాతీయ బియ్యము సంఘ అధ్యక్షుడు ట్రూటింగ్ వామ్యూహా (బియ్యాన్నం), అంతర్జాతీయ బ్యాంక్ ప్రతినిధికూడ యీ సమావేశంలో పాల్గొనుచున్నారు

"ప్రపంచములో బియ్యం ఉత్పత్తి గత సంవత్సరాలలో పెరిగినది. ఐతే జనసంఖ్యకూడ దానికి అనుగుణముగానే పెరిగిందనవచ్చు. జనసంఖ్య అభివృద్ధికన్న బియ్యము ఉత్పత్తి అధికమే అయినా అది స్వల్పమే. సరఫరా- అవసరమునకుప్రస్తుతమున్న స్వల్పభేదము - అధికం కాదు. ఇంతవరకు తీసుకున్న, తీసుకోనున్న చర్యలు సరఫరాను పడిపోనీయవు. ప్రపంచమునందుజనాభాను పరిమితం చేయుటకు తీసికోబడుచున్న చర్యల వలన జనాభా అభివృద్ధిలో తగ్గుదల యుండి అవసరానికి తగిన ధాన్యం లభించవచ్చు. ప్రపంచమంతట ఉత్పత్తి నధికంచేయు ఉద్యమము కొనసాగుచున్నందున అవసరానికన్న అధికమే పండించవచ్చు" అని దేశముఖ్ తమ ప్రారంభోపన్యాసములో తెలిపారు.

ఎఫ్. ఏ. ఓ. ప్రాంతీయ ప్రతినిధి శ్రీ కె. ఏ. బెన్నెట్ మొదట మాట్లాడుచు భారతదేశము ఆహార వ్యవసాయములందు, తీసికొనుచున్న ముఖ్యపాత్రను బట్టియేకాక అధిక బియ్యము ను వినియోగించుకొను దేశమైనందున ప్రస్తుత సమావేశం ఇచట యేర్పాటుచేయబడిందన్నారు

వివిధ దేశముల అవసరాలనుతెలిసికొని ఉత్పత్తి నధికం చేయుటకు సలహాల నిమిత్తం ఉపసంఘము యేర్పాటు చేయబడినదని ఆయన తెలిపారు.

భారత ప్రభుత్వ పక్షాన శ్రీ బి. బి. ఘోష్, శ్రీ కె. ఆర్. డాన్లే ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

శ్రీ దేశ్‌ముఖ్ తమ ఉపన్యాసమునుసాగిస్తూ గత రెండు ప్రణాళికల కాలంలో భారతదేశంచేపట్టిన విస్తృత పథకాలవలన 10 సంవత్సరాలలో 28 శాతం అధికోత్పత్తి జరిగిందన్నారు "జపాన్ వరిసాగువల్ల 70 శాతం అధికపంట లభిస్తుంది. ఈ పద్ధతి 6 మిలియన్‌ల ఎకరములకు 1958-59 లోనే వ్యాప్తిచేయబడినది. ముందు అధిక ప్రాంతాలందు ఈ పద్ధతిని వ్యాపింపచేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ప్రతిరాష్ట్రంలో ఎరువుల ఉత్పత్తికి కనీసం ఒక ఫ్యాక్టరీ స్థాపించబడగలదు. మేము అత్యవసర విషయంగా భావించి వ్యవసాయమును అభివృద్ధి చేయుచున్నాము" అని శ్రీ దేశ్‌ముఖ్ అన్నారు.

శ్రీ నెహ్రూతో కైరాన్ భేటి

న్యూఢిల్లీ, జనవరి 15

పంజాబ్ ముఖ్యమంత్రి ప్రతాపసింగ్ కైరాన్ ప్రధాని నెహ్రూను నేడు కలసి ముప్పది నిముషాలు సంప్రదించారు. పంజాబ్ రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితిని శ్రీ నెహ్రూకు వివరించాడని తెలుస్తున్నది.

జాతీయ సమైక్యతా సంఘం

శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షతన ఏర్పాటు

న్యూఢిల్లీ, జన 15

భావనగర్‌లో తీసుకున్న నిర్ణయ ప్రకారం కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎన్. సంజీవరెడ్డి శ్రీమతి ఇందిరా గాంధి అధ్యక్షతన ఒక జాతీయ సమైక్యతా సంఘాన్ని నియమించారు.

శ్రీమతి ఇందిరాగాంధి కాక శ్రీ ఫక్రుద్దీన్ అహమద్ (అస్సాం). శ్రీ ఫజులుల్ రహమాన్ (పశ్చిమ బెంగాల్), కేంద్ర మంత్రి సర్దార్ స్వర్ణ సింగ్, శ్రీ ఎ. కె. హఫీజ్కా (బొంబాయి), శ్రీ మౌలానా హిఫిజుర్ రహమాన్ (యు.పి.), శ్రీ పి. ఎస్. జార్జి (కేరళ), శ్రీ అక్బర్ అలీఖాన్ (ఆంధ్ర), శ్రీ పి.సి.సేన్ (బెంగాల్), శ్రీ వి.వి. డ్రావిడ్ (మ. ప్ర.), శ్రీ వినోదానంద్ ఝా (బిహార్), ఎ.ఐ.సి.సి. కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ ఈ సంఘ సభ్యులుగా నియమింపబడినారు. సభ్యులను కోఆప్టుచేసికొను అధికార మీ సంఘమునకుంది.

కాంగో రాజకీయాలలో సరికొత్త పరిణామం

లేనిచో సమితితో సహకరించబోమని హామరెల్డుకు లేఖ

లుముంబా తిరిగి అరెస్టు అయినట్టు వార్త

లియోపాల్డువిల్లి జనవరి, 15

కాంగో అధ్యక్షుడు కసావుబు బలపరుస్తున్న కమిషనర్ల పాలక వర్గం సమితి కార్యకర్మ ప్రత్యేక ప్రతినిధి శ్రీ రాజేశ్వర దయాళ్‌ను తత్క్షణమే ఉపసంహరింపవలసినదిగా కోరడంవల్ల కాంగోలో ఐక్యరాజ్యసమితి విచిత్ర పరిస్థితిని ఎదుర్కొనవలసి వస్తున్నది.

ఈ కమిషనర్ల పాలకవర్గ అధ్యక్షులు జస్టిస్ బొంబాకో శ్రీ రాజేశ్వరదయాళ్ పక్షపాతముతో వ్యవహరిస్తున్నాడని ఆరోపించాడు. లుముంబా అనుకూల శక్తులు బలపడటానికి రాజేశ్వర దయాళ్ కొంతవరకు తోడ్పడుతున్నాడని ఈతను అన్నాడు. కివు రాష్ట్రపు చట్టబద్ధమైన అధ్యక్షుని స్టేన్లివిల్లిలోని లుముంబా అనుకూల సైన్యాలు లేవనెత్తకపోగా, సమితి సైజీరియన్ దళాలు యీ వ్యవహారములో జోక్యం కల్గించుకొని నివారింపవలసగా, దయాళ్ జోక్యము కల్గించుకొని విరమింపజేశాడని ఈతను తన ఆరోపణలలో పేర్కొన్నాడు.

ఇక్కడి సమితి వర్గాలు బొంబాకో యొక్క ఆరోపణను ఖండిస్తూ నిలియోపాల్డువిల్లి చట్టబద్ధ అధ్యక్షుడు క్లియోపస్ కామిటాటోను మొబుటు సైన్యాలు అపహరించినప్పుడుగూడా సమితి దళాలు జోక్యం చేసుకోలేదని కాంగో అంతరంగిక వ్యవహారాలలో ఇవి తటస్థంగా ఉంటున్నాయని తెలిపారు.

సమితి ప్రధాన కార్యదర్శికి దయాళ్‌ను ఉపసంహరించవలసినదిగా కసవుబు నేడు లేఖను వ్రాశాడని ప్రకటింపబడింది. దయాళ్‌ను ఉపసంహరిస్తేనే సమితితో కాము సహకరిస్తామని యీ లేఖలో హామర్‌షెల్డుకు కసవుబు స్పష్టము చేశాడట.

పదవీ భ్రష్టం కావించబడిన కాంగో ప్రధాని పాట్రిస్ లుముంబా థైస్‌విల్లి జైలు నుండి విడుదల చేయబడినటుల ఇదివరకు వెలువడిన వార్త సరికాదని కాంగో విదేశాంగ మంత్రి జస్టిస్ బొంబాకో ప్రకటించాడు.

నిన్న థైస్‌విల్లికి ప్రసిడెంట్ కసావుబు కల్నల్ మొబుటు బొంబాకో వెళ్ళారు. నేడు ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తాము థైస్‌విల్లిలో లుముంబాను కలసి మాట్లాడలేదని తెలిపాడు. తొలుత లుముంబా విడుదలయినాడని థైస్‌విల్లిలోని సైనికులకు జీపాల వెళ్లించి కల్నల్ కసవుబు మొబుటు వారిని తిరిగి వారిని వశపరచుకొని లుముంబాను అరెస్టు చేశారని మరొక వార్త సూచిస్తున్నది.

తృతీయ ప్రణాళిక భారతస్వరూపమునే మార్చగలదు

ప్రణాళికా సప్తాహము నారంభిస్తూ గవర్నర్ వెల్లడి

హైద్రాబాద్, జన 15

తృతీయ పంచవర్ష ప్రణాళికను అమలుపరచిన తర్వాత భారతదేశ స్వరూపమే మారగలదని అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన ఆవరణయందలి థియేటర్‌లో నేర్పాటు చేయబడిన "భారత ప్రణాళికా సప్తాహము"ను ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ అన్నారు.

ప్రథమ, ద్వితీయ ప్రణాళికలు సాధించిన విజయాలపై సంతృప్తిని వెల్లడిస్తూ వాటివలన జాతీయాదాయము పెరిగిందని శ్రీ సచార్ తెలిపారు.

ప్రజలు త్యాగశీలురు కావాలని ఉద్బోధిస్తూ ప్రణాళికా విజయము ప్రజల నైతిక విలువలపై ఆధారపడియుంటుందని కనుక జాతి నైతికంగా పతనం చెందకుండా చూసుకొనాలని గవర్నర్ హెచ్చరించారు.

సభకు అధ్యక్షత వహించిన హోం మంత్రి శ్రీ మందుముల నరసింగరావు ఉపన్యసిస్తూ తృతీయ ప్రణాళికాంతంవరకు దేశమున్వయసంపన్నం కాగలదని గ్రామప్రజలునగరప్రాంతాలకు వలసపోవుటే నిరుద్యోగమునకు ముఖ్యకారణమని అన్నారు.

పంచవర్ష ప్రణాళికా విజయానికి ప్రజలు సహకరించాలని శ్రీ అక్బర్ అలీఖాన్ ఎం. పి. అభ్యర్థించారు.

అంతమున వినోద కార్యక్రమం నిర్వహింపబడినది. (స్వ.వి)

నిరశన దీక్షా సంకల్పం

కాంగ్రెస్‌లో ముఠాతత్వాల నిర్మూలనకు

హైద్రాబాద్, జన 15

కాంగ్రెస్‌లో ముఠాతత్వాలు తదితర లోపాలు పెరిగిపోతున్నాయని వీని నిర్మూలనకు గాను కాంగ్రెస్ వాదులలో హృదయపరివర్తనను తీసుకొని వచ్చుటకై ఈనెల 30 వ తేదీనుండి గాంధీభవన్ ముందు నిరశన దీక్షను పూనుటకు తాము ఆయత్తమైనట్లు ఒక ప్రకటనలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శంకర్ లాల్ గాయక్వాడ్ తెలుపుతున్నారు.

ఈ లోపాల నివారణకు ఈనెల 28 వ తేదీవరకు తమకు రాష్ట్రకాంగ్రెస్ అగ్రనాయకులనుండి హామీలు లభించవలెనని వీరి ఆకాంక్ష.

ప్రజలు పలుభాషలు నేర్చుకొని వివిధప్రాంతాలతో సంబంధము కలిగించుకోవాలి

రవీంద్రుడు చేసిన ప్రబోధం అదేనని శ్రీ బి. గోపాల్ రెడ్డి ఉద్ఘాటన

హైద్రాబాద్, జన 15

ప్రజలు పలుభాషలు నేర్చుకొని వివిధ ప్రాంతాల వారితో సంబంధములు కలిగించుకొని సుసంఘటితము కావాలనియే మహాకవి శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రబోధించారని నిన్న ఉస్మానియా విశ్వవిద్యాలయావరణలో ఠాగూరు శతాబ్ది ఆడిటోరియం శంకుస్థాపనోత్సవమునకు అధ్యక్షతవహించిన కేంద్ర ఆర్థిక, పౌరవ్యయాల మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అన్నారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయ ప్రో॥ఛాన్సలర్ యువరాజు ముఖర్జీజా ఆడిటోరియమునకు శంకుస్థాపన చేశారు.

నిజాంనవాబు విద్యాధర్మనిధి నుండి శతాబ్ది ఉత్సవాలకై యివ్వబడిన 5 లక్షల రూపాయలతో ఈ ఆడిటోరియమును నిర్మిస్తున్నారు.

25 వేల చదరపు అడుగుల విస్తీర్ణముపై నిర్మింపబడుచున్న ఈ ఆడిటోరియములో 2 వేల మంది ప్రేక్షకులకు వసతి ఉంటుంది. ఈభవన ప్రణాళికను శ్రీ ఎన్.పి. చంద్రవార్కర్ సిద్ధం చేశారు.

దేశాభిమాని, విద్యావేత్త, కళాకారుడు, రచయిత అయిన రవీంద్రుని శ్రీ గోపాల్ రెడ్డి తమ అధ్యక్షోపన్యాసంలో మిక్కిలి ప్రశంసించారు.

ఠాగూర్ గొప్పతనాన్ని గుర్తించి 1913లో వారిబెంగాలీరచనకునోబెల్ బహుమతి యివ్వబడినదని, ఠాగూర్ శతాబ్ది ఉత్సవాలు రష్యా, అమెరికా బ్రిటన్ తదితర దేశాలలో నిర్వహింపబడుచున్నాయని, ఈ మధ్యనే ఉపరాష్ట్రపతి ఠాగూర్ శతాబ్ది ఉత్సవముల సందర్భంగా ప్యారిస్‌లో ఉపన్యసించి వచ్చారని, ఠాగూర్ రచనలు పలు భాషలలో ప్రచురింపబడినాయని శ్రీ గోపాల్ రెడ్డి తెలిపారు.

ఠాగూర్ వేదాంతమును గూర్చి ముచ్చటిస్తూ అది విశ్వమానవకల్యాణమునకై ఉద్దేశించబడినదిగాని ఏ ఒక జాతికి లేక దేశానికి పరిమితమైనది కాదని రెడ్డిగారన్నారు.

రవీంద్రుడు స్వాతంత్ర్య పోరాటమునకు బెంగాలీలను ఉత్తేజపరిచారు. అయినా విశ్వభారతి వారి విశాల దృక్పథమునకు ఒక తార్కాణము. బెంగాలీభాష రవీంద్రునకుతెచ్చిపెట్టిన ఘనత ఇతరభాషలవారు వారి వారి భాషలందు శ్రద్ధవహించునట్లు చేయుటకు మూలకారణమైంది.

విద్యార్థులు తమ మాతృభాషనే కాక ఇతర భాషలను కూడ నేర్చుకోవాలి. అలాచేసిన దేశమందలి వివిధ ప్రాంతములు సుసంఘటితము కాగలవనుటలో సందేహములేదు అనిమంత్రి చెప్పారు

విశ్వవిద్యాలయాలు వివిధ భాషాబోధనలకై సౌకర్యాలు కలిగించాలని శ్రీ గోపాల్ రెడ్డి సలహా యిచ్చారు.

ప్రజలు ఆలయాలను నిర్మించి భగవంతుడినే మరచిపోకారాను అపఖ్యాతిపాలు గాకుండా రవీంద్ర ఆడిటోరియమును నిర్మించుకొనుటేగాకవిద్యార్థులు వారి ప్రబోధములను తమ జీవితములందు అలవరచుకోవాలని శ్రీ గోపాల్‌రెడ్డి కోరారు.

విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షులు శ్రీ డి.ఎస్. రెడ్డి, రిజిస్ట్రార్ ఎన్.కె. ఆచార్య ఈ ఉత్సవములో పాల్గొనినారు.

శ్రీ చంద్రవార్కర్ ఆడిటోరియం నిర్మాణ విశేషాలను తమ నివేదికలో తెలియబరిచారు.

భారతదేశమునకు బ్రిటన్ ఆర్థిక సహాయం

తృతీయ ప్రణాళికా కాలంలో రు. 66 కోట్లు

న్యూఢిల్లీ, జనవరి 15

భారతదేశ ఆర్థికాభివృద్ధికయి ఆంగ్లదేశము తన సహాయాన్ని ఎడతెగకుండా లభింపచేయగలదని బ్రిటన్ ఆర్థికమంత్రి సర్ డెన్నిస్ రిచర్డ్సన్ ఈమధ్య ఇచట ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయికి హామీ యిచ్చారని తెలిసింది.

భారతదేశ తృతీయ ప్రణాళికలో బ్రిటన్ యిచ్చు రు. 40 కోట్ల వ్యయమునుగూర్చికూడ వారు చర్చించారు. ఈ మొత్తాన్ని భోపాల్ నందలి భారీ విద్యుత్ పరికరాల ఫ్యాక్టరీ, అస్సాం నందలి నహర్‌కటియా ఎరువుల ఫ్యాక్టరీ, ఇతర కొన్ని విద్యుత్ ఫ్యాక్టరీలకయి ఉపయోగించాలని తలపెట్టబడింది. ఈ 40 కోట్లు కాక తృతీయ ప్రణాళికా కాలంలో దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీ విస్తృతికయి రు. 26 కోట్లు అప్పు యిచ్చుటకు బ్రిటన్ ఒప్పుకుంది.

ప్రపంచబ్యాంక్ ప్రతినిధుల నాయకుడు శ్రీ జోసెఫ్ రచిన్‌స్కీ కూడ శ్రీ మొరార్జీనికలిసి చర్చలుజరిపారు.

భారతదేశము గత ప్రణాళికలలో సాధించిన విషయాలను పరిశీలించు తృతీయ ప్రణాళికలో అభివృద్ధి పనులకయి ప్రపంచబ్యాంకు సహాయపడవలసిన విషయాలపై యీ ప్రతినిధి సంఘము నివేదికను సిద్ధంచేయుఉద్దేశముతో ఇచటికి వచ్చింది.

భారతదేశమునకు తృతీయప్రణాళికా కాలంలో తను చెల్లించనున్న మొత్తాలతోకూడి రు. 201 కోట్ల విదేశీ ద్రవ్యము అవసరముంది.

కొండతెగలసంక్షేమార్థం ముఖ్యమైన చర్యలు

మధ్యప్రదేశ్ ప్రభుత్వం తీసుకోనున్నట్లు సంక్షేమమంత్రి

భోపాల్, జనవరి 15

రాష్ట్ర సెడ్యూల్డు ప్రాంతమంత్రి కొండతెగల సౌకర్యార్థము మధ్యప్రదేశ్ ప్రభుత్వం కొన్ని ముఖ్య చర్యలు తీసికోనున్నట్లు కొండతెగల సంక్షేమ మంత్రి రాజా నరేష్‌చంద్ర సింగ్ ఈమధ్య తెలియజేశారు.

ఋణ విషయంలో కట్టుదిట్టా వ్యాయసహాయం అను రెండు ముఖ్య విషయాలపై మంత్రివర్గములో ప్రతిపాదన లుంచబడినాయని మంత్రివర్య ఆమోదానంతరం అవి రాష్ట్రపతి ఆమోదమునకు పంపబడునని శ్రీ నరేష్‌చంద్రసింగ్ చెప్పారు.

దర్శించండి:
అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము
హైద్రాబాద్.
1961 ఫిబ్రవరి 10 వరకు
శాయి మరియు సుబ్బు
(ఆజాద్ లో నటించిన ప్రముఖ సినీ తారలు)
మొదటిసారిగా హైద్రాబాద్ లో భరతనాట్యం ఓరియంటల్ మరియు లైట్ డ్యాన్సులను
19 జనవరి 1961 రాత్రి 7-00 గంటలకు
ఎగ్జిబిషన్ థియేటర్ లో ప్రదర్శిస్తారు.
ప్రవేశానికి రేట్లు: రూ. 10, 5, 3, 2
ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని అజంతా గేటువద్ద మొదటి రెండు తరగతులకు ఎడ్వాన్సుబుకింగ్ కలదు.

You send it - We'll Mend it
Fashions
ELECTRIC DRY-CLEANERS
KINGSWAY, NAMPALLY. PARKLANE, NAYAPUL. RESIDENCY, KACHIGUDA.

దర్శించండి:
అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం
హైద్రాబాద్.
1961 ఫిబ్రవరి 10 వరకు
నేడు స్త్రీల దినము
స్త్రీలు మాత్రమే ప్రదర్శన స్థలములోనికి అనుమతింపబడుదురు.
తర్వాతి స్త్రీల దినము: 25-1-61

ఆరోగ్యమును సాధించు సులభ మార్గము

డాక్టర్ వాడపల్లి మురహరిరావు

ఈ రోజులలో ఎక్కడచూచిన వైద్యులు, మందులషాపులు, విరివిగా కన్పడుచున్నవి. ఆయుర్వేదము యొక్క ప్రాధాన్యత శాస్త్రరీత్యా నిజమైనను ప్రజలు వాటి సత్యములను అభ్యాసము చేయుటలేదు. గత అర్ధశతాబ్దమును మనము జాగ్రత్తగా గూనవ జీవితమును గ్రమ నించిన యెడల కొన్ని రహస్యములను కనుగొనెదము, మనదేశము, మన శీతోష్ణస్థితి, మన ఆహారము; మన నాగరికతకు, మన సాంప్రదాయమునకు అనుకూలముగా ఉన్నవి. మహా ఋషులచే కనిపెట్టబడిన ఈ ఆయుర్వేదము, అందలి మూలసూత్రములు; దీర్ఘాయువునకు తోడ్పడును. ప్రకృతివైద్యము, హోమియోపతి వైద్యము, యునానీ లేవ్యామములు- ఇంచుమించుగా ఆయుర్వేద సూత్రమును పోలియున్నవి. కూనవుడు సంపూర్ణారోగ్యమును పొంది నూరు సంవత్సరములు పైగా బ్రతకవచ్చునని తెలుచున్నది. మన ఆచారములు, మన సాంప్రదాయములు మన వివాహ సాంఘిక నియమములు అన్నివిధముల మన కుపయోగకరముగా ఉన్నవనుటలో అతిశయోక్తి లేదు. ఈనాడు అమెరికా దేశములోకూడ రక్తపోటు, అతిమూత్రము, మొదలగు వ్యాధులు పెరుగుచున్నట్లు వినుచున్నాము. హటాత్తుగా గుండె ఆగిపోవుట, పక్షవాతము, జీవించినను రోగిగా బ్రతుకుట ఇవి అన్నియు అక్రమ జీవితమునకు ఫలితములు. ఈనాటి ఫిన్సిలియం, ఎం. బి. టాబ్లెట్స్, ఇంకా ఎన్నో మందులు మింగటం నాగరికతకు చిహ్నంకాదు.

శాఖాహారము మన నాగరికతకు వెన్నెముక. గుజరాత్‌లో 80 శాతం జనాభా శాఖాహారులు. మన దేశములో నూరు సంవత్సరములు పైగా జీవించిన వారితో చాలామంది శాఖాహారులు. (మోతుగుండం విశ్వేశ్వరయ్య, ప్రొఫెసర్ కార్వే, ఇంకా అనేకులు కలరు). తన పని, తన కర్తవ్యము, తన ఆశయము నియమములు చక్కగా జోడించిన యెడల ఆయుర్దాయము పెరుగును. హార్ధక్యము, రిటైర్ మెంటు మొదలగునవి చాల అప్రాకృతమైన పదములు, ఫాన్ హిండన్‌బర్గు (70 ఏండ్లు), పాస్టైన్, చర్చిల్, నెహ్రూ- ఇంకా అనేక ప్రపంచ నాయకులు 70, 80 వ ఏట అద్భుతమైన శక్తులు చూపించి దేశమును రక్షించారు.

మన లాజాజీ 80 వ ఏట బుద్ధిబలం చూపుచున్నారు. రవీంద్రనాథ్, నెహ్రూ, జయకర్, ప్రకాశం- మొదలైనవారు పై చెప్పినదానికి నిదర్శనములు. మానవుని బుద్ధిబలము, దేహబలము, క్రమ పద్ధతులపై పెరుగునుకాని తరుగదు. క్రమబద్ధమైన జీవితము గడిపినవారికి ఆరోగ్యము కరతలామలకము అవుతుంది. బాజీరావు, బాలాజీరావు, విశ్వనాథరావు మొదలగు పీష్వాలు, మహాభారత యోధులు వృద్ధాప్యముననే బాగుగా పోట్లాడినారు. "ఏమిటీతపస్సుం? ఏమిటీ కీలకము? ఏమిటీ యోగము?" అని మనము ప్రశ్నించవలయును.

(1) పరిశుభ్రమైనసీరు.
(2) పరిశుభ్రమైన గాలి.
(3) త్రికాల స్నానము.

గాలి, సూర్యరశ్మి, నీరు- వీని యొక్క విలువలను తెలుసుకొనివాడుచున్నవారి సంఖ్య అరుదు. గాలి, సూర్యరశ్మి, నీరు మొదలగు సహజ ప్రకృతి విలాసములమీదనే ఋషీజీవనము ఆధారపడియున్నది. మహర్షులు తాము; మహారణ్య విశ్వవిద్యాలయములలో ఈ సూత్రమునే అభ్యసించినారు. ప్రాణాయామము, నియమము, ఎంతయో మానవునకు ఉపయోగము చేయును. పుణ్యకర్మలు కూడ ఆయుర్దాయము సభివృద్ధి పరచును. భగవత్ ప్రార్థన, దైవభక్తి, వివిధ వ్రతములు- మన నాగరికతకు వేరుకావు. ఇవి అన్నియు. మనలను కాపాడుచున్నవి. నియమము, తపస్సు, ఆరోగ్యము, కలిసి యేడున్నవి. విరివిగా కాయకూరలు, పండ్లువాడిన వేగులలో వేడితగ్గి అన్య పదార్థములు విముక్తి చేయబడును. దేహము, మనస్సు సంపూర్ణారోగ్యమును పొందును. అప్పుడప్పుడు ఉపవాసము మంచిది. కూరగాయలలో మనకు కావలసిన దేహ పోషక పదార్థములన్నియు కలవు. పొన్నగంటి కూరలో, "బంగారు టానిక్", గోంగూరలో, ఐరన్ టానిక్, కొబ్బరిలో, రేడియం టానిక్, వివిధకూరలలో ఫాస్‌ఫెరస్ సల్ఫర్- మనము చూచుచున్నాము. మనకు కావలసిన అన్ని విటమినులు, అన్ని సూక్ష్మశక్తులు అన్నియు దంపుడు పదార్థములలోను, పాలలోను కలవు.

మిరియాల ఉండ, త్రికటకములు, త్రిఫలములు, కర్వేపాకు, ఉషఃపానము సేవించి నేత్రరోగములనుండి తప్పించుకొనవచ్చును.

ఈనాడు, ఇన్ని రోగములు కల్గియుండుట, తక్కువ జీవితకాలానికి (లో విటాలిటి)గుర్తు. కాన ధైర్యము వహించి వివిధరకములైన వ్యాయామాలలు నిర్మించి, యోగాభ్యాసము నభ్యసించి, రానున్న యువకులనైనా ఆరోగ్యవంతులుగా తయారుచేసి, ఆస్పత్రులను పెంచకుండా, దిట్టమైన దేశరక్షణ సైన్యమును (ఆరోగ్యవంతులును) తయారు చేయుదురని వాంఛించుచున్నాము. తిండిపోతుతనము పొట్టను పెంచును. సరియైన ఆహారము ఆరోగ్యమునిచ్చును.

శివాజీ మహారాజ్, జ్ఞానేశ్వర్, తుకారామ్, సమర్థ రామ్‌దాస్ కాలములలో జొన్నరొట్టెతిని శత్రువులను ఓడించకల్గిరి. మానవశక్తి పవిత్రత మీద ఆధారపడియున్నదని గ్రహించవలెను. ఆయురారోగ్య సంపన్నులుగా భారతీయులు కానలేనన్న నియమవంతమైన, ఆరోగ్యకరమైన జీవితమునలవరచుకొనవలయును. ఆయుష్షు, ఆరోగ్యసంపద; దేశసంపద అని జ్ఞాపకముంచుకొనవలయును. దేశసంపద, ప్రజారోగ్యమే. ప్రజారోగ్యము అభివృద్ధి పరచుటకు ప్రకృతివైద్యము, వ్యాయామము ముఖ్యమైనవి.

గడచిన ఏడాదిలో ఇండియా-అమెరికా ఆర్థిక సహకార కృషి

కొత్తఢిల్లీ, జనవరి 15

గత సంవత్సరం (1960)లో ఇండియా అమెరికాల మధ్య ఆర్థిక సహకారం కొత్త శిఖరాలను అందుకొన్నది.

1960 లో మలేరియా నిర్మూలన కార్యక్రమం బాగా కొనసాగించబడింది. ఇండియాలో 1953 లో 8 కోట్ల మందికి మలేరియా వ్యాధి వచ్చింది. ఆయేడే ఇండియా ప్రభుత్వం మలేరియావ్యాధి నిర్మూలనకు పని ఉద్యమం ప్రారంభించింది. కాగా 1960 లో మలేరియా రోగుల సంఖ్య 20 లక్షలమందివరకూ తగ్గిపోయింది. 20 లక్షల మందికి రావటం అంటే కూడా తక్కువే మీ కాదు. అనతి కాలంలో ఇండియాలో మలేరియా (చలిజ్వరం) జాడలేకుండా చేయవచ్చునని నిపుణులు ఆశిస్తున్నారు. ఈ మలేరియా నిర్మూలన కృషిలో ఉపయోగించిన, ఉపయోగిస్తున్న క్రిమి సంహారక ఔషధాలు తదితర మందులలో పెచ్చు భాగం అమెరికానుంచి లభించినవే.

ఉత్తర ప్రదేశ్‌లో రిహాండ్ ఆనకట్ట నిర్మాణ ఖర్చులలో 40 శాతందాకా అమెరికా విరాళంగాను, అప్పుగాను సహాయం అందజేసింది. ఈ ఆనకట్ట నిర్మాణానికి ప్రధాని నెహ్రూ ప్రారంభోత్సవం చేశారు.

చంద్రపుర్, దుర్గాపూర్, కాన్పూర్, బరౌనీ, బారాపానీలవద్ద నిర్మించే ముఖ్య విద్యుచ్ఛక్తి కేంద్రాల నిర్మాణానికి అయ్యే యావత్తు ఖర్చును సహాయంగా ఇవ్వటానికి అమెరికా ఇండియాతో ఒప్పందాలు చేసుకొన్నది.

ఈ ఒప్పందాలు 1960 లో జరిగాయి.

సాంకేతిక విద్యారంగంలో రెండు ముఖ్య సంఘటనలు 1960 లో జరిగాయి.

ఉత్తర ప్రదేశ్‌లో పూల్ భాగ్ వద్ద ఇండియా తొలి వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవం జరిగింది. అమెరికన్ లాండ్ గ్రాంటు కళాశాలల నమూనాలో దీనిని ఏర్పాటు చేస్తున్నారు.

కాన్పూరులో ఇండియన్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ పని ప్రారంభించింది. ఈ రెండు అభివృద్ధి కార్యక్రమాలకు అమెరికా డబ్బూ, నిపుణుల్నీ సహాయంగా లభింపజేసింది. డాక్టర్లకు నర్సులకు శిక్షణ సౌకర్యాలు 1960 లో బాగా విస్తరించబడినవి.

ఇండియాలో తొలిసారిగా మేలు రకం మిశ్రమ మొక్కజొన్న విత్తనాలు పండించటం జరిగింది. ఇండియన్ శాస్త్రజ్ఞులు రాక్‌ఫెల్లర్ ఫౌండేషనూ, ఇండియాలోని అమెరికా సాంకేతిక సహకార సంస్థ కలిసి పంపిన నిపుణులతో కలిసి ఈ విజయం సాధించారు.

1960 లో ఇండియా నుంచి ప్రముఖ వ్యాపారవేత్తలుగాని, కార్మిక నాయకులుగాని, శాస్త్రజ్ఞులుగాని, ఉపాధ్యాయులుగాని 800 మందికి పైగా విదేశాలలో ఉన్నత శిక్షణలో, తమకు సంబంధించిన రంగాలలో అమెరికా తదితర దేశాలు ఎటువంటి అభివృద్ధిని ఎట్లా సాధించిందీ చూచి రావటానికో వెళ్ళారు. వీరిలో ఇండియా జాతీయ ఉత్పాదన శక్తి సంస్థ (నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్) పంపినవారు చాలమంది ఉన్నారు.

1960 మే నెలలో ఇండియా అమెరికాల మధ్య జరిగిన ఆహార ఒప్పందం పరంగా అమెరికా ఇండియాకు పి. ఎల్. 480 చట్టంక్రింద నాలుగేళ్ళలో 170 లక్షల టన్నుల ఆహార పదార్థాలు పంపుతుంది. ఏ రెండు దేశాల మధ్య ఎన్నడూ వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో ఇంత పెద్ద ఒప్పందం జరిగి ఉండలేదు.

అమెరికా ఇండియాకు 1667 మిలియన్ల డాలర్లు (793 కోట్ల 50 లక్షల రూపాయలు) మేరకు సహాయం అందజేయటానికి 1960 లో ఈ రెండు దేశాలమధ్య ఒప్పందాలు జరిగాయి.

ఇండియా అమెరికాల మధ్య ఆర్థిక సహకార కార్యక్రమాలు 1951 లో ప్రారంభమైనవి. మొదలు అమెరికా ఇంతవరకు ఇండియాకు 3,740 మిలియన్ డాలర్లు (1,780 కోట్ల రూపాయలు) సహాయం అందజేసింది.

సోవియట్ దేశం వదిలిన గ్రహం

సూర్యునిచుట్టూ 200 కోట్ల కిలోమీటర్ల ప్రయాణం

మాస్కో, జన 15

1959 జనవరి 2వ తేదీన సోవియట్ దేశం వదిలిన మొట్టమొదటి మానవ నిర్మితగ్రహం "మెచ్‌టా" (స్వప్నం) గత రెండు సంవత్సరాల్లో సూర్యుని చుట్టూ 200 కోట్ల కిలోమీటర్లదూరం పయనించింది.

సూర్యమండలం చుట్టూ కక్ష్యలో వదలబడిన మొదటిరోజుల్లో యీ గ్రహం సెకెండుకు 32 కిలోమీటర్ల వేగంచొప్పున పయనించిందని స్టేట్ ఎకెడెమీ పేరిటగల ప్రభుత్వ ఖగోళ విద్యాసంస్థ వైజ్ఞానిక కార్యదర్శి విక్టర్ దవిడోవ్ నేడు "కోమ్సొమోల్స్కయా ప్రవ్దా"లో వ్రాస్తూ తెలియజేశారు.

ఈ మానవ నిర్మితగ్రహం సూర్యుని చుట్టూ తన కక్ష్యలో ఒకసారి తిరిగి రావటానికి 450 రోజులు తీసుకొంటుంది. ఒక్కొక్కప్పుడది సూర్యునికి భూమండలంచేరుకొనగలిగినదానికంటే దగ్గరగా చేరుకొంటుంది. సూర్యుని నుండి అతిదూరప్రాంతానికి చేరుకొన్నప్పుడు దాదాపు అంగారక గ్రహం కక్ష్యకు చేరుకొంటుంది. 1960 నవంబరు 25వతేదీన యీ మానవనిర్మిత గ్రహం అంగారక గ్రహం యొక్క కక్ష్యకు ఒకకోటి యాభైలక్షల కిలోమీటర్ల దూరంలోకి వెళ్ళింది.

1961 జూలై మాసంలో మానవ నిర్మితగ్రహం అది 1959 జనవరిలో యెక్కడినుండి యెగురవేయబడిందో ఆప్రాంతానికి మళ్ళీ వస్తుంది. దాని అప్పటికి భూమి ఆప్రాంతంలోఉండదు. సూర్యునిచుట్టూ పరిభ్రమిస్తున్న భూమి ఆసమయానికి దాని కక్ష్యలో ఆవలి వైపున ఉంటుంది. మానవ నిర్మిత గ్రహం తిరిగి భూమి దిగిరావటానికి ఇంకా రెండుసార్లు సూర్యునిచుట్టూ తిరిగి రావలసి ఉంటుంది. అది 1968 నవంబరులో జరుపుతుంది.

మద్యనిషేధము రద్దు సమస్య

ఈ మద్య కర్నూలు జిల్లాలోగల ఒక పంచాయతీ సమితి, విజయవాడలోగల ప్రజాపార్టీ మద్యనిషేధమును రద్దుచేయుటకు తీర్మానించినది. ఇంతకు పూర్వము పశ్చిమగోదావరి జిల్లాలోగల ఒక బ్లాకు సమితివారు నిషేధకార్యక్రమమును చేపట్టి విజయవంతము చేసెదమని తీర్మానించిరి. తెలంగాణ ప్రాంతంలోని కొన్ని గ్రామ పంచాయతీలు మద్యనిషేధము పెట్టవలెనని కోరుచున్నవి. ఇందువల్ల విషయము ఏకాభిప్రాయముతో కూరుకొనలేదని స్పష్టపడుచున్నది. స్త్రీలు ఏకాభిప్రాయముగా ఈ యమబాధ నుంచి సమాజమును తప్పించవలెనని కోరుచున్నారు. త్రాగేవారుకూడ తమ సంతానమునకు ఈ దురభ్యాసము లేకుండా ఉండవలెనని కాంక్షించుచున్నారు. ఈ స్థితిలో మద్యనిషేధము రద్దుచేయడమనేది ప్రజాస్వామిక యుగములో ఉచితమా? అని ఆలోచించవలసి ఉన్నది. త్రాగేవారి హితము కొరకు మద్య వ్యాపారము అవసరమనుకున్నచో, త్రాగనివారిని మరియు భవిష్యత్తును తానమును ఈ దురభ్యాసము నుండి వేరుగా ఉంచవలసిన బాధ్యతకూడ రాష్ట్ర ప్రభుత్వాలపై పడుచున్నది. ఈ కర్తవ్యమును సూచించే భారత రాజ్యాంగము (47) వ సూత్రము ఈ క్రిందివిధముగా ఉన్నది.

"రాష్ట్రము, ప్రజలయొక్క ఆహార పుష్టిని, జీవన ప్రమాణమును హెచ్చించుట మరియు వారి ఆరోగ్యము బాగుపరచుట నూతన ప్రాథమిక కర్తవ్యముగా పెంచగలదు. ప్రత్యేకంగా నిషా పానీయములు, నిషా వస్తువుల యొక్క ఉపయోగములు భైషధీయ అవసరములకు తప్ప ఇతరత్రా ఉపయోగించుటను నిషేధించుటలో అగ్రగామిగా ఉండగలదు."

రాజ్యాంగములో నిర్దేశింపబడిన ఈ ఆదేశము స్పష్టముగా ఉన్నది. దీని ననుసరించి నిషా వస్తువుల బహిరంగ వ్యాపారము చట్ట విరుద్ధమగుటయేగాక నిషేధమును రద్దుచేసే విషయాన్ని రాజ్యాంగము సమ్మతించడమే లేదు. అయితే ఆచరణలో అవినీతి, అక్రమాలు జరుగుచున్న వనుట యథార్థమే. చట్టరీత్యా జరుపబడు ప్రతి వ్యవహారము నేడు ఇదేమాదిరిగా ఉన్నది. యెన్నికల తతంగమంతయు పాపభూయిష్టముగా ఉన్నదని సర్వత్రా అంగీకరించుచున్నను ఎన్నికలను రద్దుచేయవలెనని ఎవ్వరూ కోరడములేదు. ప్రపంచ ప్రజాస్వామిక వ్యవస్థలో నైతికోన్నతికి సంబంధించిన కార్యక్రమము మద్యనిషేధము ఒకే ఒకటై అలుఉన్నది. దీనిని కూడ రాజ్యాంగమే చేపట్టినది. ఈ విశిష్ట కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయపార్టీలు అర్థంలోభానికి గురిచేసి ఆగము చేయుచున్నవని చెప్పుటకు అతిశయోక్తి కాదని చెప్పవచ్చును.

త్రాగుడు జిహ్వ చాపల్యానికి సంబంధించిన ప్రవృత్తి కాబట్టి త్రాగినవారిని పట్టి శిక్షించడము వివేకయుక్తముకాదు. చట్టముతోపాటు మద్యపాన నిరోధానికి తగిన ప్రచారమే జరుపవలసి ఉండును. మనదేశము సాధించిన ఆధ్యాత్మిక దృష్టిని స్థాయిలో నుంచుటకు ఈ కార్యక్రమము తప్ప వేరే మార్గము లేదు. కాబట్టి రాజకీయములకు అతీతంగా యుండు ధార్మిక పురుషులచేత ఈ కార్యక్రమాన్ని నడుపుటకు ప్రయత్నించడము ఉచితము. ఇందువల్ల ఇపుడు కనబడుచున్న అవినీతి అక్రమాలు చాలవరకు తగ్గగలవు.

-:ఉమ్మెత్తల కేశవరావు.

చెవిలో దూరిన పూస వెలికితీత

వాషింగ్టన్, జన 15

ఒక భారతీయ బాలిక చెవిలో దూరిన చిన్న ముత్యపు పూసను చెలికి తీయటానికి ఒక సేఫ్టీ పిన్నును ఉపయోగించారు. ఇది ఒక అసాధారణమైన ప్రయోగం.

ఇక్కడ ఇండియా సరఫరా సంస్థ సూపరింటెండెంటుగా ఉన్న కులదీప్ సింగ్ దత్రా మూడేళ్ళ కుమార్తె రీటా హార్దిత్ దత్రా చెవిలో దూరిన పూసను బయటికి తీయటం తన చేతకాదని వాళ్ళ కుటుంబవైద్యుడు చెప్పగా ఆపిల్లను పిల్లల ఆస్పత్రికి తీసుకపోయారు. పూస చెవిపై గూబ రంధ్రంలో ఇరుక్కొని పోయింది. ఆ ముత్యపు పూస నున్నగా ఉండటంవల్ల బయటికి లాగటానికి చేసినప్రయత్నాలన్నీ విఫలమైనవి.

వివరము ఆస్పత్రి డా॥ ఇర్విన్ సిడ్నీ జాఫె స్టెరిలైజ్డ్ పిన్నుతో పూసను గరుకు తేలేట్టు చేశాడు. తర్వాత అతి ప్రయాసమీద ఆపూస రంధ్రంలోనికి పిన్నును పోనిచ్చి బయటికి లాగాడు.

చెవికి మాత్రం ఎటువంటి దెబ్బ తగల్లేదు. పిల్లకులాసాగా యింటికి చేరింది. డా॥ జాఫె ఆపూసను జ్ఞాపకార్థం వదిలపరిచాడు.

అమెరికా-రష్యాలలో పరస్పర నిషేధాలు రద్దుకు సమాలోచనలు

వాషింగ్టన్, జన 15

అమెరికా, రష్యా దేశాలు ఒకదానినొకటి నిరాటంకంగా సందర్శించే విషయమై చర్చలు జరపటానికి త్వరలో సమావేశంజరపగునని అమెరికా సోవియట్ యూనియన్‌ను కోరింది.

సోవియట్ రాయబార కార్యాలయానికి జనవరి 6న అందజేసిన ఒక పత్రంలో ఉభయ దేశాల్లోను ఒకరి నొకరు కొన్ని ప్రాంతాలకు వెళ్ళకుండా నిషేధించే పద్ధతిని రద్దు చేసుకొంటామన్న తన కోరికను మళ్ళీ ఒకసారి అమెరికా వ్యక్తపరిచింది.

సోవియట్ ప్రభుత్వం ఇప్పుడు అట్లా అన్ని ప్రాంతాలను తెరవటానికి ఇష్టపడకపోతే క్రమక్రమంగా కొన్ని ప్రాంతాలలో ఈ నిషేధాన్ని అంచెలవారిగా రద్దుచేసుకోటానికైనా అమెరికా ఆమోదిస్తుందని కూడా ఈ పత్రంలో తెలుపబడింది. "కనుక ఈ విషయాలు చర్చించటానికి ఉభయ ప్రభుత్వాల ప్రతినిధులు సమావేశం కాదగును" అని అమెరికా ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది.

భారతదేశంలో వరిపంట

ఈయేడు అత్యధికం

లండన్, జనవరి 15

ఆసియాలో చాలా దేశాలలో ఈయేడు ఋతుమాన పరిస్థితులు అనుకూలముగా లేకపోయినా, మొదట భయపడినంతగా వరిపంట దెబ్బతినలేదని కామన్వెల్తు ఆర్థిక సంఘం నివేదికలో ఉన్నది. భారతదేశంలో ముఖ్యముగా ఒరిస్సా పశ్చిమ బెంగాల్‌లలో వరదలు వచ్చినవి. అయినా వరి బాగా పండే సూచనలున్నవని ఈ నివేదిక వివరించుచున్నది.

తిరుపతి పశువైద్య కళాశాల

అధ్యాపకుడు శ్రీ ఎ. వెంకటరత్నం

లండన్, జనవరి 15

తిరుపతిలోని ఆంధ్ర పశువైద్య కళాశాలలో ఇదివరకు అధ్యాపకుడుగా పనిచేసిన శ్రీ ఎ. వెంకటరత్నం లివర్‌పూల్‌లోని ఉష్ణ మండల దేశాల వ్యాధుల పరిశోధన కేంద్రంలో ఇప్పుడు పశువైద్యంలో పోస్టుగ్రాడ్యుయేట్ పరిశోధనలు చేస్తున్నారు. కొలంబో ప్రణాళిక ప్రకారం బ్రిటన్‌కు వెళ్ళారు. ఎమ్. ఎస్. సి. పి. హెచ్. డి. డిగ్రీలకోసం కృషిచేస్తున్నారు.

శ్రీ వెంకటరత్నం ఇప్పుడు చేస్తున్న కృషి పశువుల వ్యాధినివారణకు బాగా ఉపయోగపడుతవి.

మాక్మిలన్ దంపతులకు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ విందు

లండన్, జనవరి 15

లండన్‌లోని భారత హైకమీషనరు శ్రీమతి విజయలక్ష్మి పండిట్ లండన్‌లోని తన నివాసంలో ఈ మధ్య ఏర్పాటు చేసిన విందుకు బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీ మాక్మిలన్, వారి భార్య లేడీ డరోతీ మాక్మిలన్ హాజరైనారు. భారత డెప్యూటీ హైకమీషనరు శ్రీ టి. ఎమ్. కేల్, వైకౌంట్ మాంక్టన్ ప్రభృతులు గూడా విందుకు వచ్చారు.

భారత దేశ పర్యటననుంచి తిరిగి వచ్చిన తరువాత మార్చి 28 వ తేదీన, శ్రీమతి పండిట్ లండన్‌లో ఏర్పాటు చేసే విందులో పాల్గొనడానికి రాణీ, ఎడింబరో ప్రభువూ అంగీకరించారు.

దక్షిణ ధ్రువంచేరిన తొలి అమెరికన్ జట్టు

ఆరోహకుల చరిత్రలో 6వ స్థానం

వెలింగ్టన్ జన 15

11 మంది సభ్యులతో కూడిన అమెరికన్ ఆరోహకులదళం సిన్న ఎనిమిది వందల మైళ్ళు ట్రాక్టర్లు మీద ప్రయాణంచేసి దక్షిణ ధ్రువంచేరుకున్నది. ఈ విధంగా యిక్కడకు చేరిన అమెరికన్ జట్లలో ఇదే మొదటిది. అంతేకాకుండా ధ్రువంచేరుకున్న జట్ల జాబితాలో 6వ స్థానం మాక్రమించుకొన్నది.

ఈ దళ సభ్యులు స్వస్థలంనుంచి 38 టన్నులు బరువుండే ఎటాక్టర్లు యింకా యితర సామగ్రితో బయలుదేరి యెన్నడూ అన్వేషించని అంటార్కిటిక్ ప్రాంతాలను అధిగమించి 34 రోజులకు గమ్య స్థానంచేరుకున్నది.

అమెరికనులు నాలుగేండ్లుగా ప్రపంచంలోని దక్షిణ కీలక స్థానం పద్ద ఒక వైజ్ఞానిక కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. దీని నిర్వహణకు కావలసిన సామగ్రి విమానాల ద్వారా సరఫరా చేయబడుచున్నది.

న్యాయవాదులు తమవృత్తికి మాత్రమే పరిమితంకారాదు

సర్ సి. పి. రామస్వామి అయ్యర్ సలహా

హైదరాబాదు, జన 15

న్యాయవాదులు తమచుట్టూ జరగుచున్న యితర విషయాలను గురించి తగినంత శ్రద్ధతీసుకోవటంలేదనివారు కేవలం తమ వృత్తికి సంబంధించినంతవరకు ఆలోచనలు చేస్తున్నారని సర్. సి. పి. రామస్వామి అయ్యర్ ఈమధ్యయిక్కడ ఫిర్యాదు చేశారు.

సర్. సి. పి. ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయవాదుల సంఘ కార్యాలయంలో మాట్లాడుతూ, ఆయన న్యాయవాద వృత్తిసాగిస్తున్న కాలంలో తాను ప్రముఖ ఆంధ్ర న్యాయవాది కీ. శే. న్యాపతి సుబ్బారావు పంతులు అనంతాచార్యులు వేపారామేశం, వేమవరపు రామదాసు, నారాయణమూర్తి అల్లాడి కృష్ణస్వామి లాంటి దిగ్గంతులతో గడిపానని, వారు తమవృత్తి విషయాల్లోనే కాక యితర తదితర వ్యావహారాలలో మనస్సును కేంద్రీకరించేవారని అన్నారు. టంగుటూరి ప్రకాశం, శ్రీ వేమవరపు రామదాసు ఉభయులు ఆర్థిక జీవితంలో సహకారాన్ని తీసుకున్నారు. ఒకప్పుడు న్యాయవాది సంఘంలో ధనార్జన శక్తిమాదిరిగా చేసేవాడని పెద్ద రాజకీయ వేత్తలు భావించేవారు అంతేకాకుండా యీ వృత్తినవలంబించినవాడు వాస్తవంగా సంఘానికి అక్షరాలా చేసే వ్యక్తికాదని అప్పట్లో అనుకోవటంకద్దని శ్రీ రామస్వామియయ్యర్ వ్యక్తంచేశారు. న్యాయవాదులు రాజ్యాంగంగురించి ఆమూలాగ్రంగా అవగతంచేసుకొని ఉండటంమంచిది.

పాశ్చాత్య దేశాలలో ఉన్న న్యాయవాదుల మాదిరిగా యిక్కడ రాజ్యాంగం తెలిసిన (జూరిస్టులు) న్యాయవాదులు యీరోజున కనపడటంలేదు. నేటి శాసన నిర్మాణంలో శాస్త్ర పరిచయంలేని వారు పాల్గొంటున్నారనటానికి భారత రాజ్యాంగం ముక్కుముక్కలుగా సవరిస్తూ చట్టాలు తయారుకావట మేనని ఆయన మరో అక్షేపణ (ఫిర్యాదు) చేశారు. ఇతర దేశాలలో యీ విషయాలు మరో విధంగా పరిశీలించబడతాయి. విదేశాలలో ఏదైనా సవరణ తీసుకురావాలంటే దేశంలో శాసన నిర్మాణంతెలిసిన న్యాయశాస్త్ర పండితుల సంఘాలకు పంపిచట్టంలో రాగల చిక్కులను పరిశీలింప చేయటం ఆచారమైనన్నది. ఈ దేశంలో అలాంటి పద్ధతి లేదు ఇక్కడ కూడా చట్టం రూపొందించే ముందుచట్టంలోని అంశాలను పరిశీలించడానికి న్యాయశాస్త్ర కోవిదుల సంఘం ఉండటం అవసరంగా కనపడుతున్నది ఈ వ్యవహారం (చట్టంభ్రాణం) బృహత్తర బాధ్యతలలో కూడుకొని వున్నది. ఇది తేలికగా సాగే కార్యక్రమం కాదు అక్షర అక్షరానికి శల్య పరీక్ష చేయవలసివుంటుంది దీనిని సాధించడానికి అర్హతకలిగిన న్యాయ బృందం యిక్కడ కొరతగావున్నది. ఈ సందర్భంలో కొన్ని చర్యలు తీసుకొంటే కొంత వరకు చట్టాలు మెరుగుగా ఉంటాయి. శాసనాలు రూపొందించేందుకు పూర్తిగా న్యాయవాదులను ఉపయోగించటం లాభకరం.

నాయవాదుల భాగ స్వామ్యం గురించి ప్రస్తావిస్తూ యే వృత్తి అయినా ఒక్కరే తనకుతాను దీర్ఘకాలం నిర్వహించటం కష్టమని, ముఖ్యంగా దీనిలో వివిధ విషయాలు చూడవలసివుంటుందని, శ్రీ రామస్వామయ్యర్ న్యాయవాదులు ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా భాగస్వామ్య పద్ధతిని అనుసరించక తప్పదని అన్నారు

ఎవరూ కూడ తమను విస్మరించకుండా ఉండేటట్లు న్యాయవాదులు వృత్తికీర్తి ప్రతిష్ఠలను పరిరక్షించుకోడానికి యెల్లప్పుడూ సన్నద్ధులై ఉండాలని సర్ సి పి. రామస్వామయ్యర్ హితవొసంగారు.

సంస్థ అధ్యక్షులు శ్రీ వినాయకరావు వైద్యా ముఖ్య అతిథికి స్వాగతంచెప్పారు. శ్రీ సూర్యనారాయణ వందన సమర్పణచేశారు

విద్యార్థులసభ

21 యేండ్లక్రితం హైదరాబాదు సంస్థానానికి సర్ అక్బర్ హైదరి దివాన్‌గా ఉండేవారు; ఆకాలంలో తాను ఉస్మానియా విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం యిచ్చినట్లున్నా. నాటి సంఘటనలను పేర్కొంటూ యీవిద్యాసంస్థ దేశపుసాంస్కృతిక ఆస్తులలో ఒక ఆభరణంగా రూపొందగలదని సర్ సి. పి. రామస్వామయ్యర్ నిన్న సాయంకాలం జరిగిన అమీర్ బాగ్‌లోని ప్రభుత్వ లైయినింగ్ కాలేజీ విద్యార్థులసభలో ఉద్ఘాటించారు.

సభకు అన్వరులూమ్ కళాశాల ప్రిన్సిపాల్ జనాబ్ అలీఅక్బర్ అధ్యక్షత వహించారు. ప్రైయినింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతియాజ్ దాని ముఖ్య అతిథికి స్వాగతం చెప్పారు. ఇంకా శ్రీ రామస్వామయ్యర్ తమ

యాదగిరిలో శ్రీమద్ రామాయణ పట్టాభిషేక మహోత్సవాలు

మార్చి 17 నుండి ప్రారంభం

యాదగిరి, జనవరి 15

యాదగిరిక్షేత్రం శ్రీలక్ష్మీ నృసింహస్వామి సన్నిధిలో దేవస్థాన నిర్వాహక సంఘ యాజమాన్యాన మార్చి నెల 17 నుంచి 26వరకు "శ్రీమద్రామాయణమహాపట్టాభిషేక" మహోత్సవములు జరుపుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు సంఘ అధ్యక్షులు శ్రీ రాజా పన్నాలాల్ పిట్టి ఇక్కడ పత్రికావిలేఖరులకు తెల్పారు.

నల్గొండజిల్లాకు చెంది భువనగిరి తాలూకాలో వున్న యాదగిరిక్షేత్రం రెండవ తిరుపతిగా జగద్విఖ్యాతమైనది.

శ్రీ పిట్టి ఇంకా ఇలా తెలిపారు. ఈ సందర్భంలో శ్రీ వాల్మీకి విరచితమయిన శ్రీ మద్రామాయణ గ్రంథ పారాయణ 28, శ్రీమద్రామాయణ కథాప్రవచనము. గాయత్రి రామగాయత్రి, రామతారకం మొదలగు మంత్రజపాలు. బాలకాండ రామాయణ శ్లోకములతో ప్రతినిత్యము హోమాదులు కూడా జరుగుతాయి.

ఈ ఉత్సవాలలో తదియ, పంచమి, సప్తమి (19- 21- 23) తిథులందు యోగ్యులయినవారికి ఉపనయన సంస్కారాలు జరిపించబడుతాయి. ఆఖరురోజున ఉదయం పూర్ణాహుతి, సాయంత్రం అవబృధ స్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి.

భక్తులసహాయం విరివిగా లభ్యమయితే దీన్నే సామ్రాజ్యపట్టాభిషేకముగా మార్చాలని వుంది.

"ఇంజక్షన్ విడాసం" ఆంగ్ల వైద్యుల సొమ్ము కాదు

డా॥ డి హనుమంతరావు వివరణ

హైదరాబాదు, జన 15

ఇంజక్షన్ చికిత్సా విధానంపై ప్రజలలో మోజు పెరిగిన కారణాన ప్రతి వైద్యుడు దీనిని అనుసరించవలసి వస్తున్నది రోగులకు దీనితో ఆయుర్వేద వైద్యులు చికిత్స చేయుటకు అవకాశం యివ్వకుండా అనేక రకాలైన అవరోధాలు కల్పించ ప్రయత్నించటం విచారకరం అని సికింద్రాబాదులోని ఆయుర్వేద వైద్యులు శ్రీ డి. హనుమంతరావు ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వానికి యీ విషయములో అవరమైతే ఆయుర్వేద వైద్య సంఘాల సహకారముతో ఇంజక్షన్ చికిత్సకు సంబంధించిన శిక్షణ తరగతులను యేర్పాటుచేసి అందు తర్ఫీదు పొందిన వైద్యులకు పరీక్షలు పెట్టి వానిలో ఉత్తీర్ణులైన వారికి డిప్లొమాలు యిచ్చి అర్హులుగా చేయవచ్చునని శ్రీ రావు తమ ప్రకటనలో సూచించారు.

ప్ర

ఉషా



మిషనుపై ఉల్లాసంగా కుట్టువచ్చును
ఇండియాలో ఉత్తమమైన కుట్టు మిషను

నగదు లేక వాయిదాల పద్ధతిపై పొందగలరు.

తయారుచేయువారు:-

ది జై ఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్., కలకత్తా.

ఇండియాకు సోల్ అమ్మకపు ఏజంట్లు:-

మెసర్స్: ఏజంట్స్ అండ్ డిస్ట్రిబ్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్

-: డిస్ట్రిబ్యూటర్లు :-

—నథూలాల్ జి—

గన్ ఫౌండ్రి. హైదరాబాద్ ఫోన్: 5118	రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ ఫోన్: 6415.	మహాత్మాగాంధి రోడ్, సికింద్రాబాద్.	నిజాంపాహి రోడ్, హైదరాబాద్.

(A. A.)

నేడే చూడండి!! నేడే చూడండి!

అన్నపూర్ణా వారి :

వెలుగు నీడలు

(తెలుగు)



తా: నాగేశ్వరరావు. సావిత్రి, గిరిజ, రంగారావు. రేలంగి,సూర్యకాంతం

నిర్మాత: డి.మధుసూదనరావుబి.ఎ. దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు. సంగీతము: పెండ్యాల.

దీపక్ హైదరాబాద్. ప్యారడైజ్ సికింద్రాబాద్.

ఆటలు: 2-15, 6-00, 9-30 గం॥

ప్యారడైజ్‌లో 16,17,18,19 తేదీలలో స్పెషల్ మ్యాటినీలు మరియు శ్రీనివాస్ వరంగల్.

—నవయుగ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

ఎ. వి. ఎమ్స్. సాంఘికచిత్రము.

బిందా

(హిందీ)

ప్రభాత్ అలంకార్

హైదరాబాద్. సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 2-45. 6-15. 9-30

ప్రతిరోజు ఉదయం 10-0 నుండి 1-0 గం॥ మరియు ఆటల సమయములలో హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ.

—కర్నాటక్ ఫిల్మ్స్ లిమిటెడ్ విడుదల.

(Bahar)

6 వ సంయుక్త వారము!

సంగీత హారి

మామకు తగ్గ అల్లుడు

సాగర్ మనోహర్

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 6-00 మరియు 9-30 గం॥

లక్ష్మి- వరంగల్

భారత్- మహబూబ్‌నగర్

పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్

(Trupix) —విజయ విడుదల.

10 వ సంయుక్త వారము

అంజలి పిక్చర్స్

ఋణానుబంధం

తెలుగు

సాయిటాకీస్

బొల్లారం

రహత్ మహల్

ముషీరాబాద్.

ఆటలు: 6-00, 9-30.

మరియుమార్కండేయ- వరంగల్

మోహన్- నిజామాబాద్

—ఈస్టుఇండియా విడుదల

Trupix.

ఆకాశవాణి

హైద్రాబాదు- ఎ

మంగళ వారం జనవరి 17

466.4 మీ (643 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-45 భక్తి రంజని. 7-00 తె-వా, 7-15 విజయ వాడ వలె, 7-45 సంగీతశిక్షణ. 8-00 ఆం-వా, 8-15హిం-వా,8-30 గోవింద రావు దంతాలే, ఖయాల్, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 10-15 క్రికెట్ కామెంటరీ 12.20 విరామ సంగీతం, 12-30 కార్మికులకార్యక్రమము. 1-00వన్నా లాల్ సోనీ:బాన్సురీ, 1-15 పోవ నా చటోపాధ్యాయ: భజన్, గీత్, 1-30 భారత ప్రణాళికా సప్తాహము 1-50 తె.వా,2-00 పోవనా చటో పాధ్యాయ: భజన్, గీత్, 2-10ఉ-వా 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 క్రికెట్ కామెంటరీ, 3.20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు, 4-15క్రికెట్ కామెంటరీ, 4-40ప్రసార సమాప్తి.

సా॥ 6-00స్థానిక ప్రకటనలు,6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు. 7-30 సాహిత్య నందిని (విజయవాడ నుండి కిలే), 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 7-50 ప్రసంగము(ఉర్దూ,) 8-30 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-30గోవిందరావుదంతాలే: ఖయాల్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి కిలే, 9-50 సుగమ్ సంగీత్, 10-00 గోవిందరావు దంతాలే: ఖయాల్, 10-30 వాతావరణసూచన ప్రసారసమాప్తి.

హైద్రాబాదు -బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8 45 ప్రసార సమాప్తి.

30.84మీ(9720 కిలోసై)

మ॥ 10-15 హైదరాబాద్ ఎ వలె, 12 30 హైదరాబాదు ఎ వలె. 2-00 పాకాల సావిత్రి దేవి, 2-50 హైదరాబాద్ ఎ వలె, 4-40 ప్రసార సమాప్తి.

60 12 మీ (499 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె. 6-15 గ్రామస్థుల, కార్యక్రమము, 7-00 తె-వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 వయొలిన్ పై రాగమాలిక. 8-00 హైదరాబాద్ ఎ వలె, 9-15 ఎమ్ ఎల్.వసంతకుమారి, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-50 హరికథా కాలక్షేపము, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 భక్తి రంజని, 7-00 తె.వా, 7-15 కన్నడ:వేణువు, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం.వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి కిలే), 1-00 పేరంటము. 1 30 లలిత సంగీతము, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-30 డి.కె. పట్టమ్మాళ్, 3-45 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్ నుండి కిలే), 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు,6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సాహిత్యనందిని, 7-45 బొమ్మరిల్లు పాటలు, 8-00 కె. కణ్ణన్: వేణువు, 8-30 కల్పలత-శ్రోతలకోరినపాటలు, 9-00 ఆం-వా. 9-15 పునశ్చరణ-సంగీత శిక్షణలో చెప్పిన కీర్తనలు, 9.30 ఢిల్లీ నుండి కిలే, 9-50 హరికథ (హైదరాబాద్ నుండి కిలే). 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

పంజాబి సూబా నిర్మాణ చర్చలు

విఫలమైతే ఉద్యమమునుఉధృతం చేయాలని తారాసింగ్

అమృత్‌సర్, జన 15

పరిస్థితముతల పెట్టిన అకాలీనాయకులు శ్రీ నెహ్రూ చర్చలవలన ఫలితంగా పంజాబి రాష్ట్రనిర్మాణము జరుగకున్న మనఉద్యమముఉధృత్వం చాల్సగలదని ఇచట స్వర్ణదేవాలయ మందల మాజీసాహిత్ న సిక్కుమత స్థుల సమావేశములో మాట్లాడుచు మాస్టర్ తారాసింగ్ నిన్న ప్రకటించారు. ఈసమావేశంలోసంత ఫతేసింగ్ కూడ ఉపన్యసించారు.

కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మెకారణాల పరిశీలన

ప్రత్యేకోద్యోగ ఆగమనం

హైదరాబాద్, జన 15

కేంద్రప్రభుత్వకార్మికశాఖ సహాయ కార్యదర్శి శ్రీ ఆర్.ఎల్. మెహతా యీనెల 18ఉదయం యిక్కడకువచ్చి సికింద్రాబాద్‌లోని రైల్వేఅధికారులను, రాష్ట్ర అకౌంటెంట్ జనరల్ శ్రీ చటర్జీయింకా తదితర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను, భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ రాష్ట్రశాఖ అధ్యక్షుడుశ్రీ జి.సంజీవ రెడ్డి, హింద్ మజ్దూర్ సభ అధ్యక్షుడు శ్రీ బి.ఎస్. మహదేవ్‌సింగ్ ప్రభృతులను కలుసుకొని, గత జులైనెలలో జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మెరుగల కారణాలను గురించి చర్చలుజరిపారు.

కేంద్రప్రభుత్వం శ్రీ మెహతాను కేంద్రప్రభుత్వోద్యోగులు సమ్మెచెయ్యడానికి గల కారణాలను, వారి మనః ప్రవృత్తులను పరిశీలించడానికి నియమించింది. ఆయన యీసందర్భంలో సమాచారాన్ని సేకరించేందుకు దేశంలోపర్యటిస్తూ నిన్న యిక్కడకువచ్చి వివిధవర్గాలకుచెందిన ప్రముఖులను కలుసుకొని సంభాషణలు జరిపారు.

శ్రీ మహదేవ్‌సింగ్, శ్రీ మెహతాను కలుసుకొని కేంద్రప్రభుత్వం దూరదృష్టి విధానాన్ని అనుసరించి వుంటే సమ్మెచేయడానికి అవకాశ ముండేదికాదు. ఇదిచాల సుతిమెత్తని వ్యవహారమని, చాలజాగ్రత్తగా పరిశీలించాల్సిన విషయమనిఅన్నారు.

ఆంధ్రాభ్యుదయోత్సవాలు

నిజాంకళాశాలలో ప్రారంభం

హైదరాబాద్, జనవరి 15

హైదరాబాద్ నగరంలో తెలుగువారి నందరిని ఏకత్రితంచేసి విజ్ఞాన వికాసాల ప్రసాదిస్తూ అందరి మన్నలనందుకుంటూ దినదినాభివృద్ధినందుతున్న ఆంధ్రాభ్యుదయోత్సవాలు నిన్న సాయంత్రం నిజాంకళాశాల ఆవరణలో ప్రారంభించబడ్డాయి.

ఈసమావేశానికి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి అధ్యక్షత వహించారు.

శాసనసభ్య అధ్యక్షులు శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు వింతలు సమావేశాన్ని ప్రారంభించారు.

శాసనసభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఉపన్యసించారు

గత 11 సంవత్సరాలనుండి ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆశ్రిత కళాశాలల ఆంధ్ర విద్యార్థి సమష్టి సంఘములచే ఈఉత్సవాలు నగరంలో జరుగుతూ వేలాది తెలుగువార్ని ఆకర్షిస్తూఉన్నవి.

ఇటలీచే అంతరిక్ష రాకెట్ ప్రయోగం

రోం, జన 15

ఇటలీదేశము మొట్టమొదటిపర్యాయం రాకెట్‌ను అంతరిక్షంలోకి పంపినట్లు ఇటలీ రక్షణ మంత్రిత్వశాఖాధికారి ఒకరు ప్రకటించారు.

రాకెట్ 170కిలోమీటర్ల (100మైళ్ళ) ఎత్తువరకు పోయిందని, చాలాదూరం వరకుకూడ అగుపించునట్టి సోడియం ఆవిరిని అది వదిలిందని అనధికారికార్యాలు తెలిసింది.

రాకెట్ ప్రయోగము ఇటలీ శాస్త్రీయ కార్యక్రమమునందలి అంశమేనని, రక్షణ మంత్రిత్వ వాయుసేన శాఖ మరియు జాతీయపరిశోధకసంస్థ అమెరికాసహాయంతో యీ కార్యక్రమమును నిర్వహించుచున్నవని, రాకెట్ ప్రయోగ వివరాలు తర్వాత ప్రకటించబడినని పైఅధికారి తెలియజేశారు.

పొగాకు కార్మికులకు న్యాయం చేకూర్చాలి

శ్రీ జగన్నాథరావు అభ్యర్థన

హైదరాబాద్, జన 15

పొగాకు పరిశ్రమలందు పనిచేయు కార్మికులవిషయాలను పరిశీలించి న్యాయం చేకూర్చుటకు ఒక వేతన నిర్ణాయక సంఘాన్ని నియమించాలని ఐ ఎన్.టి.యు సి. ఆంధ్రశాఖాధ్యక్షులు శ్రీ వి. జగన్నాథరావు నిన్న ప్రభుత్వమును అభ్యర్థించారు.

పొగాకు కార్మికుల కనీసవేతననిర్ణాయక సంఘ సలహాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్చివేసిందని, వేతననిర్ణాయక సంఘం పురుషులకు రు. 2.95 స్త్రీలకు రు. 2.00 ఇవ్వాలని సూచించగా ప్రభుత్వం 2.00, రు. 1.75 రు తగ్గించిందని, ఈ నూతన వేతనమును నిర్ణయించుటలో ప్రభుత్వము పొగాకు కార్మిక సంఘాలను గాని, ఐ ఎన్ టి. యు.సి.ని గాని సంప్రతించకపోవుట దురదృష్టకరమని, వేతన నిర్ణాయకసంఘ సిఫారసులు కార్మికులకు ఆమోదకరముగా రూపొందించబడియుండగా ప్రభుత్వము తగ్గించుటకు కారణమేమో తెలియుటలేదని శ్రీ రావు పేర్కొన్నారు.

దేశస్వాతంత్ర్యాన్ని యువకులుపరిరక్షించాలి

సరోజినీహాలులో డా॥ అయ్యదేవరవారి ప్రబోధ.

హైద్రాబాద్, జనవరి 15

బహుకాలం భారతదేశం పరాయి పాలనలో మగ్గి అనేకబాధలకు గురి అయింది. పూజ్యగాంధీజీ నాయకత్వాన సాగిన ప్రజోద్యమాలలో పాల్గొని వెనుకటితరంవారు శ్రమమరచి మాదులకోర్కె నిస్వార్థంగా దేశస్వాతంత్ర్యానికి సర్వస్వం ధారపోసి సత్ఫలితాన్ని పొందగలిగారు. ఆఫలితమే నేడు మన మనుభవిస్తున్న స్వతంత్ర భారతదేశం. 1947లో దేశానికిస్వతంత్రత లభించింది. అనేకసమస్యలుమనకెదురైనాయి. వాటినన్నింటిని తొలగించుకొంటూ రిపబ్లిక్ దేశంగా రూపొందించుకోగలిగాము అంతేకాకుండా దేశాభ్యుదయానికి అవసరమయ్యే ప్రణాళికలను తయారుచేసుకొని అమలుపరచుకొనుటలోనిమగ్నులమైఉన్నాము. ఈప్రణాళికలుసఫలం కావడానికి, నేటి యువతరంవారు ముందుకువచ్చి కార్యోన్ముఖులు కావాలి, అని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి పద్మభూషణ డా॥ అయ్యదేవర కాళేశ్వరరావు ఈమధ్య యిక్కడ ప్రబోధించారు.

హైదరాబాద్ మండల పాటలు, నాటకాలగోష్ఠి తుదిపోటీల సందర్భంలో సరోజినీహాలులో జరిగిన బహుమతి ప్రదానసభకు జిల్లాకలెక్టర్ శ్రీ కె. వాసుదేవరావు అధ్యక్షత వహించారు. సభలో జరిగిన కవిసమ్మేళనంలో పాల్గొన్న శ్రీ దాశరథి, శ్రీ జోయి భీమన్న, ఉత్పల సత్యనారాయణాచార్య తమ స్వీయ కవితాగానం చేశారు. దీనికిముందు మెదక్ జిల్లా కొండపాక హైస్కూలు విద్యార్థులు నూతన శాంతులు నాటకం ప్రదర్శించారు. తర్వాత బుర్రకథ పాటలు గొల్లసుద్దులు, జానపదపాటల కార్యక్రమాలునిర్వహించబడ్డాయి తర్వాత డా॥ కాళేశ్వరరావు పోటీలతో గెలుపొందిన జట్టులకు బహుమతిప్రదానం చేస్తూ యింకా యిలా ప్రసంగించారు: స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవడం యువకులమీదనే ఆధారపడివున్నది. వారే యీ బృహత్తరబాధ్యతనుస్వీకరించి దేశప్రగతికి కృషిచెయ్యాలి. రష్యాలో 32 యేండ్లనుంచి ప్రణాళికలు అమలుజరుగుతున్నాయి జార్ ప్రభుత్వం అంతమొందినపుష్కరానికి దేశాన్ని అభివృద్ధిచేసుకోడానికిప్రణాళికలను వారు రూపొందించుకొని అమలుపరచుకొంటున్నారు వారు అక్కడ మొదటినుంచిబాధలుపడ్డారు మనము యీప్రణాళికలను ప్రారంభించి 10యేండ్లు నిండుతున్నాయి. యిప్పటికి మనము రెండవప్రణాళిక చివరిఘట్టానికి చేరుకున్నాము మూడోరిమొదలు పెట్టబోతున్నాము. గాంధీజీ కలలుకన్న గ్రామపునర్నిర్మాణముదృష్ట్యా ప్రణాళికలను తయారుచేసుకోవటం జరిగింది. మనకుండే జనాభాలో బాలభాగం పల్లెటిదిక్కులోనే ఉన్నది. వారికవసరమయ్యేప్రాజెక్టులు, ఆనకట్టలువగైరా నిర్మిస్తూ చిన్నతరవో పరిశ్రమలను నెలకొల్పుతోడానికి మనప్రభుత్వాలు కృషిచేస్తున్నాయి. ఇంకాగ్రామస్థులు తమబాధ్యతలను తామే నిర్వహించుకోడానికి వీలుగా పంచాయతీచట్టం ద్వారా పంచాయతీలు సమితులు, పరిషత్తులు యేర్పాటుచేయటం జరిగింది వానిద్వారాగ్రామాలస్థాయిలో పరిపాలనచేయడానికి గ్రామస్తులకు వీలుకల్పించబడింది పల్లెలతోవుండే వారుకక్షలనుచంపుకొనిదేశకళ్యాణానికై కష్టించాలి. దానికి అన్యత అవసరం అవిధంగాచేస్తే లాభం. లేకుంటే అనర్థాలుతప్పవు, పనిచేసేవ్యక్తి తగినంత ప్రోత్సాహమిచ్చేందుకు ప్రచారం అవసరం అదియిక్కడలోపించింది ప్రచారం యెక్కువకావాలి. అది లభిస్తే చేయదలచుకున్న అభ్యుదయ కార్యక్రమం చురుకుగా ముందుకు సాగటానికి వీలేర్పడుతుందని శ్రీ కాళేశ్వరరావు ప్రసంగాన్ని ముగించి పోటీలలో గెలుపొందిన జట్టులకు బహుమతిప్రదానం చేశారు.

ఉత్తమనాటకాలుగా పొత్తుల వ్యవసాయం, నేనునాదేశం(కర్నూలు) ఎన్నికైనాయి నల్గొండజిల్లా మంగళారం కలాన్ గ్రామానికి చెందిన భారతీబాయి (బాలిక) ప్రదర్శించిన భరతనాట్యానికిబహుమతిలభించింది. బుర్రకథ జట్టుకు ఒక బహుమతిలభించింది జిల్లా పౌరసంబంధాలశాఖ అధికారి శ్రీ ఇంద్రర్తి ఆంజనేయుల వందనసమర్పణతో సభముగిసింది.

కడం - మంచిర్యాల తారురోడ్డు నిర్మాణం

హైదరాబాద్, జన 15

మంచిర్యాల-కడంల మధ్యరోడ్డుకు తారు వేయడానికి రాష్ట్రప్రభుత్వం 6 లక్షల రూపాయలు మొదట్లో కేటాయించింది తారురోడ్డువేసే కార్యక్రమం పూర్తిచేయడానికి అదనముగా 6 50 లక్షల రూపాయలు అవసరమున్నట్లు కనపడుతున్నది.

ప్రభుత్వం మంచిర్యాల పట్టణంలో సిమెంటు రోడ్లు వేయడానికి గ్రాంటు రూపంలో డబ్బు కేటాయించలేదని తెలుస్తున్నది.

ముందు జంటనగరాల్లో మద్యాన్ని నిషేధించాలి

ప్రముఖుల సంయుక్త ప్రకటన

హైదరాబాద్, జనవరి 15

తెలంగాణా జిల్లాలలోప్రవేశపెట్టే మద్యనిషేధ చట్టాన్ని జంటనగరాల్లో ముందు అమలు పరచటం ప్రారంభించాలని భూదాన ఉద్యమంలో ప్రథమ విశాఖదాత శ్రీ వి. రామచంద్రారెడ్డి హరిజన సేవాసంఘ అధ్యక్షులు శ్రీ సుబ్బారావు; పురపాలక సంఘ సభ్యురాలు శ్రీమతి ఆశాదేవి సంయుక్తంగాచేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆ ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది.

గాంధీజీ దేశానికి అందచేసిన నిర్మాణ కార్యక్రమాలలో సూచించిన దేశంలో మూడుఅంశాలలోఇదిఒకటి. బ్రిటిషు ప్రభుత్వం మద్యనిషేధాన్ని దేశంలో అమలుపరచడానికిముందుకు వచ్చిన పక్షంలో తాను సాగిస్తున్న సత్యాగ్రహాన్ని విరమిస్తానని అన్నారు. నిర్మాణ కార్యక్రమాలలో మిగిలిన అంశాలు ఖాదీ అభ్యుదయం, హరిజన సంక్షేమం. పోలీసుశాఖకు మద్యనిషేధ కార్యక్రమాన్ని అజమాయిషీ జరిపే బాధ్యతను కట్టబెట్టిన కారణాన అది సవ్యంగా అమలు జరగలేదని చెప్పక తప్పదు. పోలీసు సిబ్బంది యీ విషయంలో ప్రజల సహకారాన్ని పొందజాలక పోవడమేనని భావిస్తూ దీనిని సర్దుబాటు చేసుకొనుటకు ప్రజల తోడ్పాటును తప్పనిసరిగా తీసుకోవటముఖ్యం. ప్రస్తుతం తెలంగాణాలోని వాతావరణంచూస్తే తడిగాను, రాష్ట్రంలోని దాని పరిసరాలు పొడిగాను ఉంటున్నవి అంటే ఒకచోట మద్యదేవత సాక్షాత్కారం, మరోచోట దేవత అంతర్ధానం ఒకేసారి జరుగుతున్నాయని అందరూ భావిస్తున్నదే. దీనివల్ల తెలంగాణా జిల్లాలు మద్యసేవనానికి అలవాటుపడ్డ భక్తులకు తీర్థక్షేత్రాలుగా విలసిల్లుతున్నాయి. ఇక్కడ మద్య ఉత్పత్తి, విక్రయాదులు యిటీవల బాగా పెరిగాయని అంచనా వేయవచ్చు. ఈ విధంగా తటస్థించటంవల్ల అన్ని విధాలా వాతావరణంవిషపూరితమవడానికి వీలేర్పడుతున్నది. ప్రాచీన కాలంలో కూడా యీ దేశంలో మద్యపానమునకు యే ఒక రూపోత్సాహమిచ్చినట్లు కనపడదు అందరూ దానిని తలెత్తకుండా చేయడానికే కృషిచేశారు. అంతేకాకుండా జాతి సంస్కృతికే తీరని కళంకముగా విశ్వసిస్తుండేవారు.

మద్యనిషేధచట్టం రాష్ట్రమంతటా ఒకే స్థాయిలో జిల్లాకు సమితులద్వారా అమలు జరిపించాలని వీలుగా జిల్లా పరిషత్తు పంచాయతి సమితుల చట్టములో యీ విషయాన్ని కూడా చేర్చాలని ప్రకటనలో ప్రభుత్వాన్ని పైప్రముఖులు అర్థించారు.

విద్యార్థులు- యూనిఫార్మ్

న్యూఢిల్లీ, జన 15

యూనిఫార్మ్‌వలన పాఠశాల విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుందని శ్రీ నెహ్రూ అన్నారు.

జాతీయాభివృద్ధి సంఘసమావేశంలో మాట్లాడుచు, అన్ని విధాలా యూనిఫార్మ్‌మంచిదని,యూనిఫార్మువల్ల క్రమశిక్షణ అలవడుతుందని, ఇది బడితోట యిప్పుడే ప్రవేశపెట్ట వీలులేకపోయినా ప్రవేశపెట్టు విషయమును మరవరాదని, సాధ్యమైనంతవరకు విద్యార్థులకు యూనిఫార్మ్ కర్యము సొకలిగించాలని శ్రీ నెహ్రూ చెప్పారు.

శ్రీనెహ్రూపేరు,చిత్రం వ్యాపారప్రచారార్థం ఉపయోగించరాదు

చట్టరీత్యా అదినేరముకాగలదని ప్రకటన

న్యూఢిల్లీ, జన 15

కొందరు వ్యాపారులు, ఇతరులు శ్రీ నెహ్రూపేరును, చిత్రమును తమతమ వస్తువుల ప్రచారనిమిత్తం ఉపయోగించుకొనుట శ్రీ నెహ్రూ దృష్టిలోకి వచ్చిందని, ఇట్టిసంప్రదాయము అనధికార యుతమేకాక సహించరానిదని, చట్టరీత్యా ఇదొక నేరమని,కనుకఇకముందు శ్రీ నెహ్రూ పేరుగాని, చిత్రముగాని ప్రచారనిమిత్తం ప్రజలెవరూ ఉపయోగించుకోగూడదని ప్రధానమంత్రి కార్యాలయమునుండి మొన్నఒక పత్రికా ప్రకటన చేయబడినది.

పెండి, బంగారుధరలు

సముద్రాల రాఘవులు గారి-చంద్రయ్య సిద్దంపల్లి జారు, ఫోన్ నెం. 4890

హైదరాబాద్, జనవరి 15

బంగారం	157 00
అశోక్ చిప్పలు	137-25
సవరన్	90-50
వెండి తు 100	231-00
చిల్లర తు1 కి	2-34

టెండర్ ప్రకటన

1-4-1961 నుండి హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఉద్యాన వనములకు కావలసిన సామానులను సరఫరా చేయుటకై సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి, ఈ టెండర్లు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లోని హైదరాబాదు ప్రభుత్వోద్యాన వనములు సూపరింటెండెంట్ కార్యాలయానికి 6-2-61 తేదీ ఇండియన్ స్టాండర్డ్ టైం ప్రకారం మధ్యాహ్నం 2 గంటల వరకు చేరవలెను. అదేరోజున యీ క్రింద సతకంగల వారి కార్యాలయంలో ఇండియన్ స్టాండర్డు టైం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు టెండర్లు తెరువబడును. ఆ సమయమునకు టెండరు దారులు లేక వారి ప్రతినిధులుగాని హాజరు కావచ్చును.

క్రమ సంఖ్య	వివరాలు	ధరావతు డబ్బు	షెడ్యూలు టెండరు ధర
1.	వివిధ రకాల డయామీటర్ల పైపు ఫిట్టింగులు, పాయింట్లు, జి. ఐ. పైపులతోసహా తోట పరికరాలు, వస్తువులు.	రూ. 100	1-02
2.	తోట సామానులు (ఎరువులు)	రూ. 200	2-04
3.	ఆహార దినుసులు (జంతువులకు)	రూ. 250	4-08
4.	ఫాచర్	రూ. 200	2-04
5.	గొడ్డు మాంసము, మాంసము (ఎముకలు లేనివి, ఎముకలు కలవి)	రూ. 150	2-04
6.	పశువులకు పండ్లు	రూ. 100	1-02
7.	చైనీస్ గార్డెన్‌లో సైకిల్ స్టాండు	రూ. 25	1-02
8.	వివిధ రకాల స్టాండర్డు సైజులో మట్టికుండలు	రూ. 100	1-02
9.	చీపుళ్ళు, తట్టలు	రూ. 50	1-02

షెడ్యూలులో పేర్కొన్న వస్తువులు, ఉజ్జాయింపు పరిమాణాలలో వస్తువులు చూడదలచుకున్నవారు క్రిందసంతకం చేసినవారి కార్యాలయంలో కార్యాలయం పనిచేయు ఏ రోజునైనావచ్చి చూడవచ్చును.

హైదరాబాద్‌లోని స్టేటు బ్యాంకులో పి. డిపాజిట్స్ అడ్వాన్సులు, మరియు వడ్డీలేని II డిపాజిట్స్ 1. మైనర్ పద్దుక్రిందగాని, సివిల్ డిపాజిట్లు- రెవిన్యూ డిపాజిట్లు 2. మైనర్ పద్దుక్రిందగాని టెండరుదార్లు ధరావతు డబ్బుకట్టి దాని ఒరిజనల్ చాలాన్‌ను టెండర్‌తో జతపరచి పంపవలెను.

పైన పేర్కొన్న వస్తువులకు ఎదురుగా చూపబడిన ఒక్కొక్క మొత్తాన్ని చెల్లించి కార్యాలయం పనిచేయు గంటలలో ఏరోజునైనా నిర్ణీత టెండరు ఫారాలను కొనవచ్చును.

ఆచాయువు పన్ను, అమ్మకం పన్నులు చెల్లించి వర్టిఫికెట్లు కూడా టెండరుదార్లు తమ టెండర్లతో జతపరచ వలసి ఉంటుంది.

ఎం. ఎ. అఖిల్

సూపరింటెండెంట్, ప్రభుత్వ ఉద్యాన వనములు.

టెండరు ప్రకటన

నాగార్జునసాగరు ఎడమ కాలువ, ఆంధ్రప్రదేశ్

నాగార్జునసాగరు ఎడమకాలువకు సంబంధించిన యీ క్రింద యివ్వబడిన పనులకై "రిజిష్టర్డు" కంట్రాక్టరుల నుండి, ఇంజనీయరింగు సంస్థల నుండి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరాలు, టెండరు పట్టీలు, స్పెసిఫికేషన్లు ప్లాన్లు మొదలైన పబ్లిక్‌వర్క్సుశాఖ సూపరింటెండింగు ఇంజనీయరు నాగార్జునసాగరు ఎడమకాలువ సర్కిల్, మిర్యాలగూడా, కార్యాలయము నుండి, కాలువపనికి సెట్టు 1 కి అమ్మకపు పన్నుతో సహా రూ. 3.16 లు. బ్యాంకు డ్రాఫ్టు పే అండ్ అకౌంట్సు ఆఫీసరు- 2 విజయవాడ (ఉత్తరము) నకు డిమాండు డ్రాఫ్టురూపములో చెల్లించి, 4-1-61 తేదీ తరువాత, కార్యాలయము పనిచేయు దినములలో ఉదయము 11 గంటల నుండి సాయంత్రము 4-30 గం॥ వలకు పొందవచ్చును.

టెండరుపత్రాలను కోరుతూ వచ్చేవరభాస్తులు పై కార్యాలయాన్ని 3.2.61 తేదీ లోగా చేరవలయును. టెండర్లు 14-2-61 తేదీ 3 గంటలవలకు స్వీకరింపబడును. అదేదినము సాయంత్రము 4-00 గంటలకు తెరువబడును.

వరుస సంఖ్య	పని వివరము	పని పూర్తి కావలసిన గడువు	బయానా ధనము	సెక్యూరిటీ డిపాజిట్టు అగ్రిమెంటు బాండు పై సంతకము చేయునపుడు చాలు చేయవలసిన ధనము.
1	2	3	4	5
1	మట్టిపని, 1425.00 వ చైను నుండి 1439.00 వ చైను వలకు (28 మైలు)	12 నెలలు	రూ. 2,818	రూ. 2,818
2	మట్టిపని: 1464 50 వ చైను నుండి 1478.00 వ చైను వలకు. (28 మైలు)	18 నెలలు	రూ. 5,229	5 229

టెండర్లు పంపువారు యీ క్రింద వ్రాసిన పత్రాలు చాలు చేయగోరుచున్నాము:-

1. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్టు.
2. టెండరు యిచ్చు వారి వద్ద పనిచేయుచున్న మెషినరీలిస్టు.
3. ఇదివలలో పూర్తిచేసిన పనులు, ఆపని యొక్క గడువు, మొత్తము విలువ.
4. టెక్నికల్ పనివారున్న లిస్టు.

టెండరుకొలకు చెల్లించిన సొమ్ము తిరిగి యివ్వబడదు.

(బి. సత్యనారాయణ)
సూపరింటెండింగు ఇంజనీరు.

నాగార్జునసాగరు, ఎడమకాలువ సర్కిలు,
మిర్యాలగూడ, నల్లగొండజిల్లా, ఆంధ్రప్రదేశ్.

టెండర్ ప్రకటన

మా యొక్క మామూలు, నిబంధనలు, షరతుల ప్రకారము మా షక్కర్‌నగర్ ఫ్యాక్టరీకి ఆర్గనిక్ నైట్రోజన్ 7.5 శాతము కనీసము కలిగి యున్నట్టి వేరుశనగ చెక్క 9900 టన్నులు సప్లయి చేయుటకు సీలు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు పాడిన మొత్తమునకు టన్ను కు రు. 5/- రేటు చొప్పున డిపాజిట్ పైకము చెల్లించవలెను. కనీసము 500 టన్నులకు టెండరు చేయవలెను. ఆర్డరు పొందిన మొత్తమును 1961 ఫిబ్రవరి మొదటి వారమునుండి ఏప్రిల్ చివరలోపున సమానమైన నెలసరి వాయిదాలలో సప్లయి చేయవలెను. ఏ కారణము చూపక ఏ టెండరయిన అంగీకరించుటకు, నిరాకరించుటకు మేము హక్కుకలిగియున్నాము మరియు పేర్కొనబడిన రేటు సమ్మతము కానియెడల పార్టీతో సంప్రదింపులు జరుపుటకు కూడా హక్కు కలిగియున్నాము.

టెండర్లు దిగువ సంతకము చేసినవారికి 31-1-1961 సా॥ 3-0 గం॥లోపున అందునట్లు పంపవలెను.

టెండరు నిబంధనలు, షరతులను కాపీకి రు 1/- చెల్లించిన యీ కార్యాలయమునుండి పొందవచ్చును.

పోస్టు బాక్స్: 117,
ఫతేమైదాన్ రోడ్
హైదరాబాద్ (ఆ-ప్ర)

సేల్స్ అండ్ పర్చేజ్ ఆఫ

అఖిలభారత సెకండరీ విద్యా మండలి తృతీయ సమావేశం

విద్యామంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీపి.ఎన్.కృపాళ్ ప్రారంభోపన్యాసం

న్యూఢిల్లీ, జన 15

తృతీయ పంచవర్ష ప్రణాళిక అంతంనాటికి సెకండరీ విద్య సంబంధించినంత వరకు సికరపరచిన రాష్ట్ర పథకాల ప్రకారం, పరిస్థితి ఇలా ఉంటుందని ఈమధ్యఅఖిలభారతసెకండరీవిద్యామండలి తృతీయ సమావేశంలో విద్యా మంత్రిత్వశాఖ కార్యదర్శి కృపాళ్ సింగ్ తెలిపారు. వారి ప్రారంభోపన్యాసంలో ఈ దిగువ అంశాలను గూడ పేర్కొన్నారు.

14-17 ఏళ్ళమధ్య వయస్సుగల విద్యార్థులను అదనముగా 15 లక్షల మందిని లేదా వీలైతే యింకా పైగాను పాఠశాలలలో చేర్చడం జరుగుతుంది. దీనితో మన సెకండరీ పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య 45 లక్షలకు పెరుగుతుంది.

తృతీయ ప్రణాళిక అంతంనాటికి 7000 పైచిలుకు హైస్కూళ్ళను హయ్యర్ సెకండరీ స్కూళ్ళుగా మార్చడం అవుతుంది. ఈ విషయంలో ఆశించిన అభివృద్ధి సిద్ధించక పోవడానికి ముఖ్యకారణంగా దగా కావలసిన ఎలక్ట్రిక్ సైన్స్‌ను బోధించడానికి అర్హులైన ఉపాధ్యాయులు లభించక పోవడము.

తృతీయ ప్రణాళిక అంతంనాటికి దేశంలో యింకా సుమారు 12 వేలు పాత పద్ధతిని సెకండరీ స్కూళ్ళు ఉంటాయి. రెండు పద్ధతులుగా సెకండరీ స్కూళ్ళను నడపడంవల్ల అనేక చిక్కులు ఏర్పడుతున్నాయి. అందువల్ల పాధ్యమైనంతత్వరలో హైస్కూళ్ళన్నింటినీహయ్యర్, సెకండరీస్కూళ్ళుగా మార్చివేయడం అవసరం.

సెకండరీవిద్యకు పట్టుకున్న చిక్కులన్నిటికిపరిష్కారమార్గం బహుళార్థ సాధక పాఠశాలలను ఏర్పాటుచేయడమేనని తోస్తోంది. ముమ్మందు సెకండరీదశలోకి విద్యార్థుల సంఖ్యాకంగా ప్రవేశించడం జరుగుతుంది. అందుకోసం ఈ సంఖ్యాక విద్యార్థుల వివిధమైన అవసరాలకు అనుగుణంగా బహుళార్థసాధక పాఠశాలలను ఏర్పాటుచేయవలసి ఉంది. అందుచేత తృతీయప్రణాళికాకాలంలోఉన్నవస్థలోని లోపాలను తొలగించడానికి నిశ్చయించాము. ప్రస్తుతం బహుళార్థ సాధకపాఠశాలలలో నీలైనంత వరకు అదనముగా కోర్సులను ఏర్పాటు చేస్తారు. అర్హులైన సుశిక్షితులైన ఉపాధ్యాయులను తర్ఫీదుచేసే నిమిత్తం, 4 ప్రాంతీయ కళాశాలలను నెలకొల్పడానికి నిశ్చయించాము. 4 వ ప్రణాళికనుంచి పెద్దఎత్తున ఈ బహుళార్థ సాధక పాఠశాలలను ఏర్పాటు చేయడానికి వీ అవుతుంది.

అయితే ఈపాఠశాలల విషయంలో తేలవలసిన సందిగ్ధాంశాలు యింకా అనేకం ఉన్నాయి కాగా తృతీయ ప్రణాళికలో శాస్త్రబోధనకు సంబంధించినంతవరకు మాత్రం పరిస్థితి సంతృప్తికరంగానే ఉంటుంది. దేశంలోని అన్ని సెకండరీ పాఠశాలలలోను జనరలు సైన్సును పాఠ్య విషయంగా ఏర్పాటుచేయడం వెంటనే సాధ్యం కాకపోవచ్చును. తృతీయ ప్రణాళిక అంతంనాటికి కూడా అస్సాం, మహారాష్ట్రవంటి కొద్దిరాష్ట్రాలలోనూ, కొన్ని కేంద్ర పాలిత ప్రాంతాలలోమతే సౌకర్యం అన్ని పాఠశాలలలోను లభించకపోవచ్చును. అయితే ఈస్వల్ప లోపాన్ని నాలుగో ప్రణాళికలో పూరించడానికి వీలు అవుతుంది.

అభిమాన విజ్ఞాన శాస్త్రబోధనకుసంబంధించి పరిస్థితినిరుత్సాహకరంగాలేదు. తృతీయ ప్రణాళిక ఆరంభే నాటికి సుమారు 9వేల పాఠశాలలలో ఉన్నత విజ్ఞాన బోధన సౌకర్యాలు కల్పించబడగలవు. అంటే యీసౌకర్యాలు 47 శాతం పెరుగుతాయన్న మాట ఏమైనా శాస్త్రబోధనకు అర్హులైన సుశిక్షితులైన ఉపాధ్యాయులు తగినంత మందిఉంటేనే మరం యీకార్యక్రమాన్ని మరింత విస్తృతంగా అమలు జరపగలం.

సెకండరీ స్థాయిలో శాస్త్రబోధన సౌకర్యాలను పెంపొందించేందుకు తృతీయ ప్రణాళికాకాలంలో ఎక్కువ ప్రాముఖ్యమివ్వబడుతోంది. ఇందుకు కొన్ని అనుబంధచర్యలు కూడా సీసుకోవలసివుంది పాఠశాలలలో సైన్సు క్లబ్బులను ఏర్పాటు చేయడంతో ద్వితీయ ప్రణాళికా కాలంలోఇందుకు నాంది ప్రస్తావన జరిగింది. అయితే, వీటిద్వారా చాలా సాధించాము, అని చెప్పడానికి వీలులేకపోయినా, సరి అయిన పద్ధతిలో మనంకృషి ప్రారంభించామని చెప్పవచ్చును తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో యీ పథకాన్ని మరింత విస్తృత పరచదలచాము.

సెకండరీ పాఠశాలలలో విద్యావిషయాలలోనూ విద్యార్థులు ఎంచుకునే వృత్తి విషయాలలోనూ సలహాలిచ్చేందుకు ప్రత్యేకశాఖ లేర్పాటుచేయడానికి దురదృష్టవశాత్తు ఇంకాతగినంత కృషి జరగలేదు పాఠశాలస్థాయిలో ముఖ్యంగా సెకండరీ విద్యాస్థాయిలో ఇట్టి సలహా శాఖలుండడం అత్యంత అవసరం. అయితే, తదితర విద్యా కార్యక్రమాలకు వలెనే ఇట్టిశాఖలు ఏర్పాటుచేయడానికి కూడా సుశిక్షితులైన సిబ్బంది అవసరం. దేశంలో అట్టి సిబ్బందికి ప్రస్తుతం కొరతగా వుంది అయితే, తృతీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరునాటికి కొద్ది సిబ్బందితో అయినా ప్రతి సెకండరీ పాఠశాలలోనూ ఇట్టి సలహాశాఖ లేర్పడేందుకు వీలుగా ఒక కనీస కార్యక్రమాన్ని రూపొందించాం. ఇందుకోసం, కేంద్ర రంగంలో తగినంత సొమ్ము కేటాయించడమైంది. కొన్ని రాష్ట్రాలలో వృత్తి సలహాశాఖలు నువ్యవస్థీకృతమై బాగా పనిచేస్తున్నాయి. మరికొన్ని రాష్ట్రాలు ఇంకా ప్రారంభదశలోనే వున్నాయి. కొన్ని రాష్ట్రాలలోఅసలు ఇట్టి శాఖలు లేనేలేవు అన్ని రాష్ట్రశాఖలలో తగినంతమంది సిబ్బందితో ఏర్పాడాలనీ, తృతీయ ప్రణాళికతొలి సంవత్సరంలో అయినా యీసలహా కార్యక్రమం ప్రారంభించబడాలనీ నా అభిప్రాయం.

అధ్యాపక శిక్షణలో మార్పులు తెస్తున్న విస్తరణ సర్వేసుల పథకం సెకండరీ విద్యా పునర్నిర్మాణానికి ఎక్కువగా దోహదం చేసింది. ఈ పథకం ఉత్తమఫలితాలనిచ్చింది. ఈ ఫలితాలు ప్రోత్సాహకరంగా వుండడంతో తృతీయ ప్రణాళికా కాలములో ఈ పథకాన్ని మరో 50 శిక్షణ కళాశాలలకు విస్తృతం చేయతలపెట్ట బడింది. మధ్యప్రదేశ్ వంటి కొన్ని రాష్ట్రాలు యీ పథకం ప్రాముఖ్యాన్ని గుర్తించాయి. రాష్ట్రంలో ప్రతి అధ్యాపక శిక్షణ కళాశాలలోనూ ఒక విస్తరణ కేంద్రాన్ని నెలకొల్ప నిర్ణయించింది. ఈ విస్తరణ కేంద్రాల స్థాపనకు తృతీయ ప్రణాళికలో కేటాయింపు మనం ఆశించినంతగా లేదు నిధులు పరిమితంగా వున్నందువల్ల 50 కేంద్రాలనుస్థాపించాలన్న లక్ష్యం ముప్పై, ముప్పై రెండు కేంద్రాలకే పరిమితమయింది. తృతీయ ప్రణాళికాకాలంలో వీటిని కేంద్ర ప్రభుత్వమే నిర్వహించి ఆర్థిక సహాయం చేస్తుంది. వీలైనన్ని అధ్యాపక శిక్షణ కళాశాలలలో యీ పథకం అమలు జరగాలని నా అభిప్రాయం. ఈ సమితి ఆ విషయాన్ని పరిశీలించాలని నా కోరిక.

గత రెండు సంవత్సరాల నుంచి పరీక్షా సంస్కరణలను గురించి చర్చలు జరుపుతూనే వున్నాం. దీనికి ఎంతో ప్రాముఖ్యము వుంది ఇందుకుగాను తక్షణం పరీక్షా ఫలితాల సమీక్షక రాష్ట్రశాఖలను ఏర్పాటు చేయడం అవసరం.

సెకండరీ విద్యా సంస్థల పాఠ్యక్రమములో మరికొన్ని కొత్త విషయాలను కూడా బోధించేందుకు వీలుగా ఉద్యోగంలో వుండగానే ఉపాధ్యాయులను తర్ఫీదు చేసేందుకు కేంద్ర విద్యామంత్రిత్వశాఖ గత కొద్ది సంవత్సరాలలోనూ చాలా కార్యక్రమాలను నిర్వహించింది. వివిధ స్థాయిలలో గోష్ఠులూ, సమావేశాలూ జరిగాయి. ఈ కార్యక్రమం ఎంతో లాభదాయకమైనది. అందువల్ల ప్రతి రాష్ట్రమూ యిట్టి కార్యక్రమాలను అమలు జరిపేందుకు చర్యలు తీసుకోవడం అవసరం.

సెకండరీ విద్యాస్థాయిలో అభివృద్ధి సాధించడం చాలా అవసరం. తృతీయ ప్రణాళికా కాలంలో యీ రంగంలో మనం సాధించగల ప్రగతిని బట్టి, మనముందు కార్యక్రమాలను నిర్ణయించుకోవలసి వుంటుంది.

అంధ్ర ప్రదేశ్ స్వంత ఉత్పత్తిని కొనండి.

అజంతా సైకిళ్ళు

* గట్టిదనము, * మన్నిక,
* సులభముగ నడుచుట,
* సరమైన ధరలు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము, హైద్రాబాద్ నందలి శాఖ పరిశ్రమల పెవిలియన్‌లో మా విభాగమును దర్శించి, ప్రదర్శించబడిన వివిధ రకాలనుండి నచ్చిన దానిని ఎన్నుకొండి.

తయారీచేయువారు:

బి. కిషన్‌లాల్ సైకిల్ ఇండస్ట్రీ

ఆఫీసు. ఉస్మాన్‌గంజ్ హైద్రాబాద్ ఫోన్: 4988. (ఆ-ప్ర)

ఫ్యాక్టరీ: మాస్‌రారోడ్ నిజామాబాద్ ఫోన్: 177. (ఆ-ప్ర)

(A. A.)

ప్రతి ఇన్‌ఫెన్‌టోన్ గ్రిప్‌వాటర్ సీసాతో మీ ఫొటోకాని లేక ఆత్మీయుల ఫొటోకాని 1961 క్యాలెండర్‌లో యిమిడ్చి నట్టి దాని బహుమతి పొందండి!

ఇన్‌ఫెన్‌టోన్

స్టాల్‌ను ఖరీదు చేయండి!

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము హైద్రాబాద్.

(A. A.)

నేటి రాత్రి నేటి రాత్రి

ఉత్తమ విశదచిత్రమని ప్రేక్షకులు పొగడుచున్నారు.

ఎన్. ఎ. టి. వారి:

సీతారామ కళ్యాణం

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, కాంతారావు, సరోజాదేవి, గుమ్మడి, పద్మనాభం, వాగయ్య.

నిర్మాత: ఎన్. త్రివిక్రమరావు.

కమల్ హైద్రాబాద్. రాజేశ్వర్ సికింద్రాబాద్.

నేడు ఆటలు: 2-0; 5-45; 9-30 గం॥

మరియు రాజరాజేశ్వరి వరంగల్. సుందర్ ఖమ్మం. హనుమాన్ కాయగూడ.

(TRUPIX) — ఈస్టు ఇండియా విడుదల.

గ్రామ వార్తలు

ఎర్రవల్లి యువజన సంఘ కార్యవర్గం ఎన్నిక

గజవెల్లి, జన 15

గజవెల్లి సమితి అధ్యక్షులు శ్రీ బీంరెడ్డి ఆధ్వర్యమున ఎర్రవల్లి గ్రామములో యువజన సంఘ సమావేశము జనవరి 5న జరిగినది ఈ సమావేశంలో సంఘాధ్యక్షులుగా శ్రీ కమ్మరి రామయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ కంసాలి రామచంద్రయ్య, కార్యదర్శిగా శ్రీ బత్తిని లక్ష్మీ నరసయ్య, కోశాధికారిగా శ్రీ కృష్ణమూర్తి ఎన్నుకోబడినారు.

పిట్లము

నిజామాబాద్ జనవరి 15

నిజామాబాద్ జిల్లా బాన్సువాడ తాలూకా పిట్లము గ్రామపంచాయతి ఎన్నికలు జనవరి 8న నిర్వహింపబడినవి. శ్రీయుతులు నీలకంఠ నారాయణ, జి. రామారెడ్డి, కె. నారాయణ, ఎన్. మల్లయ్య, ఆగంరెడ్డి, ఆగమయ్య (హరిజన రిజర్వుస్థానం) ఏకగ్రీవముగా పంచాయతి సవంఘమునకు ఎన్నుకోబడినారు.

శ్రీయుతులు కె. గంగాధర్, సయ్యద్ యాసీన్, సి, పండరినాథ్, గొల్ల సయిదులు పోటీలో తమ తమ ప్రత్యర్థులను చిత్తుగా ఓడించి ఎన్నుకోబడినట్లు పోలింగ్ జరిగిన తర్వాత జనవరి 8 సాయంత్రము ప్రకటించ బడినది.

జడ్చర్ల సమితి క్రీడోత్సవాలు

జడ్‌చర్ల జనవరి 5

జనవరి 6, 7ల్లోజడ్చర్ల సమితి జిల్లాకు క్రీడోత్సవాలు స్థానిక మాధ్యమిక పాఠశాల మైదానములోజరుపబడెను.

ప్రథమున శ్రీ కొత్త కేశవులు సమితి అధ్యక్షులు పతాకారోహణము సలిపి టోర్న మెంట్సు ప్రారంభోత్సవము గావించిరి. సమితి జిల్లాకు లోగల మాధ్యమిక మరియు ప్రాథమిక పాఠశాలల జట్టులు పోటీలందు పాల్గొన్నవి. నాటి సాయంకాలము శ్రీ కొత్త కేశవులు అధ్యక్షతన బహిరంగ సమావేశము జరిగినది. శ్రీ పి. పురుషోత్తం టోర్న మెంట్సు నివేదికను చదివి వినిపించిరి. శ్రీ గౌరవనీయ జి. భానుమూర్తి జిల్లా విద్యాధికారి టోర్న మెంట్సును గూర్చి సంక్షిప్తముగా ఉపన్యసించి, తమ కరకమలములచే పారితోషిక ప్రదానము గావించిరి

తర్వాత కార్యదర్శి కృతజ్ఞతలతో సమావేశము ముగిసెను. రాత్రి 8 గంటలనుండి 11 గంటలవరకు సాంస్కృతిక ప్రదర్శనములు జరిగెను.

వరంగల్ జిల్లా నాటక గోష్ఠి

వరంగల్, జనవరి 15

జిల్లా నాటక ఆటల గోష్ఠి కార్యక్రమాలు హనుమకొండలో యీ నెల 6, 7 తేదీలలో జరిగిన సందర్భంలో స్థానిక ఎ. వి. వి. మల్టీపర్పస్ హైస్కూలువిద్యార్థులచే "పోటాపోటీలు" డోర్నకల్ జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులచే "ప్రగతి" అనే నాటకాలు ప్రదర్శించబడ్డాయి. డోర్నకల్ హైస్కూలుకు ప్రథమ బహుమతి, వరంగల్ స్కూలుకు ద్వితీయ బహుమతి లభించినవి. పోటీలలో పాల్గొన్నములుగు హైస్కూలు విద్యార్థులు ప్రదర్శించిన ఆంధ్రజ్యోతి నాటకానికి మెరిట్ బహుమానం దక్కింది. శ్రీ వెంకట్రామయ్య పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. కలెక్టర్ జనాబ్ మొహినిన్ జీన్ షబీర్ కార్యక్రమాలకు అధ్యక్షత వహించారు.

12వ సంయుక్త వారము

విశదల్ ప్రొడక్షన్సువారి:

కనకదుర్గ పూజా మహిమ

తీరందాట్ కరీంనగర్. సెలెక్టు బొలారం.

మరియు

ప్రభాత్ నిజామాబాద్. కృష్ణాటాకీస్ సూర్యపేట.

పూర్ణా రిలీజ్.

(Nima)

డాక్టరేట్ బిరుదు

కుమారి సరోజినీదేవి, ఆంధ్ర శాస్త్రంలో చేసిన పరిశోధనకు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సిండికేట్ డాక్టరేట్ బిరుదు యివ్వడానికి నిశ్చయించింది.

డెంటల్ కౌన్సిలుకు డా॥డి. జె. రెడ్డి ఎన్నిక

గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. జగన్నాథరెడ్డి డాక్టరు జి. వి. సత్యనారాయణమూర్తి స్థానే ఆంధ్రప్రదేశ్ దంత వైద్యుల సంఘ సభ్యులుగా ఎన్నికయినారు.

అభినందన సభ

ఆంధ్రప్రదేశ్ నాన్ గజిటెడు ప్రభుత్వోద్యోగుల సంఘ అధ్యక్షుడు యీనెల 12న సంస్థ అధ్యక్షులు శ్రీ జి. శ్రీరాములు తిరిగి ఉద్యోగంలో ప్రవేశించడానికి అనుమతిస్తూ సంస్థను గుర్తించినందుకు ప్రభుత్వమును అభినందించడానికి గాంధీభవన్‌లో సమావేశం జరిగింది.

సంస్థ కార్యదర్శి ఎ వామనరావు, బి. రామయ్య, నారాయణరెడ్డి, సురేందర్నాథ్, భద్రయ్య, మొదలగువారు రాష్ట్ర ప్రభుత్వోద్యోగులపట్ల సానుభూతితో వ్యవహరించినందుకు అభినందనలు తెలుపుతూ ప్రసంగించారు. శ్రీ శ్రీరాములు చేసిన ఉపన్యాసంలో మిగిలిన సమస్యలు పరిష్కరించడానికి జాయింట్ స్టేట్ కౌన్సిళ్ళ నేర్పాటు చేయాలని కోరారు.

ఆయుర్వేద పరీక్షలు

హైద్రాబాదు కేంద్రమున మార్చి 27 నుండి నిర్వహింపబడు అఖిలభారత ఆయుర్వేద విద్యాపీఠ (ఢిల్లీ) భిషక్, విశారద, ఆచార్య పరీక్షలందు పాల్గొను విద్యార్థులను నాగార్జున విద్యాపీఠము (మురళీధర్ బాగ్)లో తేల్చుకొను తేదీని విద్యార్థుల సౌకర్యార్థము జనవరి 15నుండిఫిబ్రవరి10వరకు పొడిగించాలని నాగార్జున ఆయుర్వేద విద్యాపీఠ పాలకవర్గము నిన్న ఇచట సమావేశమై నిర్ణయించింది. ఈ సంవత్సరము సరీక్షకు వెళ్ళదలచుకున్న ఆయుర్వేద వైద్యులకు కూడ సౌకర్యములకలిగించాలని పై పాలకవరము నిశ్చయించింది.

గుంటూరు జిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గ సమావేశం

హైద్రాబాద్, జనవరి 15

త్వరలో జరుగనున్న జిల్లా యువజన కాంగ్రెసు సమ్మేళన సందర్భంలో యీ నెల 19 న శ్రీ జి. వెంకటరెడ్డి అధ్యక్షతన గుంటూరు జిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గం సమావేశమై నిర్ణయాలు తీసుకొంటుంది కార్యవర్గ సమావేశంలో ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మంతెన వెంకట్రాజు శ్రీ వెంకట్రామయ్య (ఎం.ఎల్.ఎ.) ప్రభృతులుపాల్గొంటారని తెలుస్తున్నది

ఖాండ్వా-హింగోలి మార్గంపై గూడ్సుబండి ప్రమాదం

బొంబాయి, జనవరి 15

నూతనంగా ప్రారంభింప బడిన ఖాండ్వా- హింగోలి రైల్వేపై గూడ్సుబండి పట్టాలు తప్పినదనే మొన్న ప్రచురించినవార్త తప్పుడు సమాచారమని, బండిపట్టాలు తప్పినది పూర్లా- హింగోలి సెక్షన్ పురాతన రైల్వే స్టేషనులోనని మధ్య రైల్వే పౌర సంబంధ అధికారి వలన సమాచారమందింది.

చైనా-బర్మా ఒడంబడికతో జతపరచిన దేశపటమునకు ఇండియా వ్యతిరేకత

న్యూఢిల్లీ, జన 15

చైనా-బర్మా ఒడంబడికతో జతపరచబడిన దేశపటమునకు బర్మా, చైనా ప్రభుత్వములకు భారత ప్రభుత్వము తన వ్యతిరేకతను తెలియజేసింది ఈ పటముతో సరిహద్దురేఖ పశ్చిమ చివర మాక్ మోహన్ రేఖను దాటి 8 మైళ్ళు, భారతదేశములో చూపబడినదని ఒక అధికారి నిన్న ఇచట తెలిపెను.

ఉస్మానియా విద్యార్థుల ద్వితీయ కాంగ్రెసు సభలు

జనవరి 28, 29 లలో

హైద్రాబాదు, జనవరి 15

ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థుల ద్వితీయ కాంగ్రెసు మహాసభలు యిక్కడ ఈనెల 28, 29 తేదీలలో జరుగుతాయి. మద్రాసు రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కాంగ్రెసు సభలను ప్రారంభిస్తారు. ఈ సందర్భంలో వైజ్ఞానిక, సారస్వత, క్రీడల, పోటీలునిర్వహించబడతాయి.

స్థానికవార్తలు

జనవరి 20న సాయంత్రం 5 గంటలకు ఆంధ్రప్రదేశ్ ఓలియంసిక్ అసోసియేషను సర్వసభ్యసమావేశము అడిషనల్ ఐ. జి. పి. శ్రీ శివకుమార్ లాల్ అధ్యక్షతన ఫతేమైదాను పెవిలియన్‌లో జరుగును. ఈ సమావేశములో కార్యనిర్వాహక వర్గ ఎన్నికలు నిర్వహింప బడును.

గోష్ఠి సమావేశం

స్థానిక డెమోక్రాటిక్ యూత్‌లీగ్ ఆధ్వర్యాన నేటి సాయంత్రం ఇక్కడ శ్రీకృష్ణదేవరాయ గ్రంథాలయంలో సామ్యవాదంలో యువకుల పాత్ర అనే అంశంపై గోష్ఠి జరుగుతుంది. డాక్టరు జయసూర్య కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. శాసనసభ్యులు గోపాలరావు ఎర్రోళ్ళు, మాకినేని బసవపున్నయ్య ఎం. పి. ధనిక్‌లాల్ మండల్, వి. బి రాజు రాజబహదూర్ గౌడ్ ఎం. పి. ఇందు చర్చలలో పాల్గొంటారు.

రాష్ట్ర ఉద్యోగుల భీమా కార్పొరేషన్ సిబ్బంది సంఘ వార్షిక సమావేశము

జనవరి 22న వై. ఎమ్. బి. ఎస్. హాల్ (సుల్తాన్‌బజార్)లో జరుగును సంఘాధ్యక్షుడు శ్రీ ఎన్. సత్యనారాయణరెడ్డి సభకు అధ్యక్షత వహించెదరు.

ఆంధ్ర ప్రదేశ్ ప్లేగ్, మలేరియా కార్మికుల సంఘ ప్రథమ సమావేశమునకు నారాయణగూడ వై. ఎం. సి. ఏ. హాల్‌లో

జనవరి 16న సాయంత్రం 6 గంటలకు ఉప ముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి ప్రారంభోత్సవము గావించెదరు. ఐ. ఎన్. టి. యు. సి. రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి సమావేశానికధ్యక్షత వహించెదరు.

సాయుధ దళాల వార్షికోత్సవం

శ్రీ తిమ్మయ్యచే వందన స్వీకరణ

న్యూఢిల్లీ, జనవరి 15

వివిధ సాయుధ దళాలకు చెందిన 3 నేల సైనికులు నేడు సైనికుల వార్షిక దినవేడుకలలో పాల్గొన్నారు. సైనికాధ్యక్షులు జనరల్ శ్రీ కె. ఎస్. తిమ్మయ్య ఈ సందర్భమున సైనిక వందనము స్వీకరించారు. ఈ సంవత్సరం మే నెలలో శ్రీ తిమ్మయ్య పదవీ విరమణ చేయనున్నందున ఇదియే వారు తిలకించు నట్టి తుది కవాతు కాగలదు. కనుకనే దీనికి అధిక ప్రాముఖ్యం ఇవ్వబడినది.

"మీతోగూడ నేను 35 సంవత్సరాలు పని చేశాను. శాంతి, యుద్ధములతోకూడిన యీ 35 సంవత్సరాలలో మీరు నాయందు చూపిన భక్తికి మీకు కృతజ్ఞత తెలుపుటకు నేను యీ సదవకాశాన్ని వినియోగించుకుంటున్నాను. నేను నా స్థానమును లెఫ్టినెంట్ జనరల్ ఎస్. భావర్‌కు అప్పగించుటకు మిక్కిలి గర్విస్తున్నాను. మీరు నాయందు చూపిన శ్రద్ధాభక్తులు వారియందు కూడ చూపగలరని ఆశిస్తున్నాను. మీ అందరిని నేను ఒక మంచి వ్యక్తి చేతులందుంచుచున్నందుకు ఎంతో సంతోషంగాఉంది. ఆయన మిమ్ము నా వలెనే ప్రేమపూర్వకంగా కాపాడుతూనాయకత్వం వహించగలరని ఆశిస్తున్నాను" అని శ్రీ తిమ్మయ్య వేలాది సైనికులు, ప్రజలు పాల్గొన్న సమావేశములో మాట్లాడుతూ చెప్పారు.

గత సంవత్సరం సాయుధ దళాలు పెక్కు విషమ పరిస్థితులను ఎదుర్కొవలసివచ్చిందని, ప్రకృతి శక్తుల వల్ల దేశమునకు కలిగిన విపత్తులనుండి ప్రజలను రక్షించుటలో సైనికులు శక్తివంచన లేకుండా పని చేశారని, ప్రస్తుతము మనలను విడిచివెళ్ళిన వారిని మనమెప్పుడూమరువలేమని, వారి ఆత్మశాంతికై మనమెప్పుడూ భగవంతుని ప్రార్థిస్తామని, పదవిని సైనికులు చేపట్టినా శక్తివంచన లేకుండా శ్రమించాలని, ముఖ్యంగా సైనికులు శరీర సౌష్ఠవం కలిగి, సైనిక విజ్ఞానమునలవరచుకొని శాంతి, యుద్ధ సమయాలందు తమ విధులను నిర్వర్తించుటకు సంసిద్ధంగా యుండాలనని శ్రీ తిమ్మయ్య కోరారు.

శ్రీ తిమ్మయ్య ఉపన్యాసానంతరమున "భారత్-కి-జై" అను మూడు నినాదాలతో కవాతు మైదానమునకు మారుమ్రోగింది.

జనరల్ తిమ్మయ్య రాకకు పూర్వమే శ్రీ భావర్ మైదానమువచ్చి సైనికవందనం స్వీకరించారు. ఆ తర్వాత శ్రీ తిమ్మయ్య రాగానే సైనికవందనం వారికివ్వబడినది. జనరల్ తిమ్మయ్య జీపులోనెక్కి సైనికుల ముందు వరుసను పరిశీలించారు.

తృతీయ ఫైనాన్సు కమిషను

12మాసాలలో పనిపూర్తిచేయు సంకల్పమున్నట్లు శ్రీ చాందా వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 15

రాజ్యాంగప్రకారం 15 మాసముల వ్యవధి ఉన్నప్పటికి కమిషను 12 మాసాలలోనే పనిని పూర్తిచేయుటకు సంకల్పించినదని మొన్న ఇచట విలేఖరులతో పేర్కొనుచుటిస్తూ తృతీయ ఫైనాన్సు కమిషను అధ్యక్షులు శ్రీ ఏ. కె. చాందా తెలియజేశారు

తృతీయ ప్రణాళిక మొదటి సంవత్సరము (1961- 62)నకు ద్వితీయ ఫైనాన్సు కమిషను ప్రతిపాదనలు ఉపకరిస్తాయి గనుక పర్యిస్తుత కమిషను మధ్యాంతర ప్రతిపాదనలేవీ చేయదని, తృతీయఫైనాన్సుకమిషనుప్రతిపాదనలు 4 సంవత్సరాలకే పరిమితమైయుండుట వలన చతుర్థ కమిషనుప్రతిపాదనలు, చతుర్థప్రణాళిక ఒక దానితో నొకటి సంబంధం కలిగి యుంటాయని శ్రీ చాందా అన్నారు.

ఫైనాన్సు కమిషను ఒక్కొక్క రాష్ట్రము యొక్క జనసాంద్రతను, సాంఘిక పరిస్థితులను పరిశీలిస్తుందని, ఇందుకయి కమిషను వివిధ రాష్ట్రాలను పర్యటిస్తుందని శ్రీ చాందా చెప్పారు.

ఈ విలేఖరుల గోష్ఠిలో కమిషను సభ్యులందరు పాల్గొన్నారు.

మద్రాస్ క్రికెట్ టెస్టు

మద్రాస్, జనవరి 15

ఇండియా - పాకిస్తాన్‌ల మధ్య ఇక్కడ జరుగుతున్న వాల్గవ క్రికెట్ టెస్టు పోటీలో మూడవరోజు ఆట అంతమయ్యేసరికి నాల్గువికెట్ల నష్టానికి ఇండియా 177 పరుగుల చేసింది. (ఉమ్రీగర్ నాట్ ఔట్ 11, బోర్డే నాట్ ఔట్ 4 ఎక్స్ట్రాలు 10)

గీత పారిశ్రామిక సహకార సంఘం కార్యవర్గం

సికింద్రాబాద్, జన 15

లాలాపేటలోని గీత పారిశ్రామిక సహకార సంఘ సభ్యులు గత నెల సమావేశమై సంస్థ అధ్యక్ష పదవికి శ్రీ కుర్యాలి లింగయ్యను ఎన్నుకొన్నారు. మిగిలిన కార్యవర్గానికి యీ క్రింది వారిని ఎంపిక చేసుకున్నారు: ఉపాధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారుల్లుగా శ్రీయుతులు పంజాలు స్వామి, కె.ఆర్. ఈశ్వరయ్య, కురల్లి శాయన్నగారలు; సభ్యులుగా కురల్లి అంజయ్య, కురల్లి యాదయ్య, కురల్లి పెంటయ్య, అల్లిబాద యాదయ్య, పి. వి. కొమరయ్యగారలు ఎన్నికైనారు. సహకార సంస్థల ఇన్సుపెక్టరు ఎన్నికలకు ముందు సంస్థ నిర్వహణ బాధ్యతలను సమావేశంలో చెప్పారు.

మెరిసే ప్రతిదీ బంగారం కానట్లే

ప్రతి రంగు అద్దం నిజమయిన క్రోక్ కాదు

సులోచనాలనెప్పుడూ నమ్మకమైనచోట కొనాలి.

మేనేజరు పోరూం

డా॥ లుఖ్మాన్ గారు

జనతా ఆప్టీషియన్

కంటి అద్దముల నిపుణులు, నేత్ర చికిత్సకులు, న్యూ వసంత్ విహార్ లాడ్జి ఎదురుగా నిజాం పాహా రోడ్, హైద్రాబాద్.

ఫోన్: 6141.

ప్రకటన

డిస్ట్రిక్టు (కోర్టు) అండు సెషన్సు కోర్టు ఖమ్మంమెట్టు

O.P.No:—28 of 1960

దరఖాస్తుదారులు:—

(1) బొమ్మిమాడిక్యమ్మ భర్త రాములు, వెలమ, 46 సం॥ ఖమ్మం
(2) బొమ్మినారాయణమ్మ భర్త .. .. 84 సం॥ ..
(3) బొమ్మి వినోదిని తండ్రి రాములు, 10 సం॥ } మైనర్లు గార్డియన్
(4) బొమ్మి సుగుణ తండ్రి .. 8 సం॥ } తల్లి నారాయణమ్మ
(5) బొమ్మి హేమలత .. 8 సం॥ } ఖమ్మం

విషయము:- బస్సురూట్ల పర్మిటు నె 16/57 ది 7-12-1957 బస్సు నె A. P. K. 970 ఖమ్మంనుండి యిల్లెందు మరియు పర్మిట్టు నె 7/56 ది 17-5-1956 బస్సు నె APH 19 యిల్లెందు నుండి ఖమ్మం నడుపు పర్మిట్ల వారసత్వము.

యిందు మూలమున సమస్త జనులకు తెలియ జేయునదేమనగా పైనుదహరించిన బస్సురూటు పర్మిట్ల యజమాని బొమ్మి రాములుగారు ది 27-11-1960 ఖమ్మంమెట్టులో గతించినందున వారి భార్యలైన నె 1.3రు దరఖాస్తుదారులు మరియు కూతుళ్ళు 3, 4, 5 దరఖాస్తుదారులు మైనర్లు అయినందున తమ తల్లి నారాయణమ్మ సంరక్షకత్వములో వుండి తాము సదరు బొమ్మి రాములుకు వారసులమనియు పైనుదహరించిన బస్సురూట్ల పర్మిట్లు వారసత్వము తమకు మాత్రమే సంక్రమించినదనియు, "వర్సెషన్ సర్టిఫికేటు" నా: ది 10-12-1960 న దరఖాస్తు దాఖల్ వున్నారు. కావున యీ సందర్భముగా ఎవరికిగాని ఏ విధమైన ఆక్షేపణ ఉన్న యెడల ది 25-1-1961 తేదీన డిస్ట్రిక్టు అండు సెషన్సు ఖమ్మంమెట్టు కోర్టులో స్వయముగాగాని లేక అర్హతగలిగిన మరెవ్వరిద్వారాగాని రికార్డు సాక్ష్యాధారములయుక్తముగా ప్రవేశపెట్టగలరు లేని యెడల సదరు దరఖాస్తు విచారణ జరిపి తీర్పు చెప్పబడును. తర్వాత యెటువం